ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

WEDNESDAY 15TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 196 COST : 3\- KHAMMAM, TELANGANA

బుధవారం 15 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 196 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు



## మంత్రుల మధ్య విభేదాలు
# అబద్ధం
### మీడియా చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్



నల్గొండ,అక్టోబరు14: ఇరిగేషన్ శాఖలో అవినీతి ఆరోపణలు అవాస్తవమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తన శాఖ, తన జిల్లా అభివృద్ధి పనులపై తాను ఫోకస్ పెట్టానని వ్యాఖ్యానించారు. మంత్రుల మధ్య సమన్వయం ఉందని.. విబేధాలు లేవని క్లారిటీ ఇచ్చారు

## 42శాతం రిజర్వేషన్లు
# చారిత్రాత్మక నిర్ణయం

### కాంగ్రెస్ పార్టీ బిసిలకు అండగా జివో ఇచ్చింది
### హైకోర్టు జీవోను కొట్టేయడం బాధాకరం
### సుప్రీంలో గట్టిగా వాదనలు వినిపంచేందుకు సిద్ధం
### అభిషేక్ మను సంఘ్వితో చర్చించామన్న పిసిసి చీఫ్

న్యూఢిల్లీ,అక్టోబర్14: తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున



# అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

### తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు
### ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబరు14: తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రభాకర్ రావు సిట్ అధికారులు కోరిన సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేస్తూ, దర్యాప్తు ప్రక్రియలో సహకరించడం ప్రతి నిందితుడి బాధ్యత. సిట్ అడిగిన వివరాలు ఇవ్వకపోవడం




## బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న
# బిజెపి, బిఆర్ఎస్
### అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో తట్టుకోని బిఆర్ఎస్
### మంత్రి కొండా సురేఖ మండిపాటు



వరంగలా,అక్టోబరు14: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ

## కదులుతున్న బస్సులో
# మంటలు
### ప్రయాణికుల్లో 15మంది
## సజీవ దహనం



జైసల్మేర్,అక్టోబర్14: రాజస్థాన్‌లోని జైసల్మేర్ లో మంగళవారంనాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదులుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్‌కు
# గుణపాఠం తప్పదు
### మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక


**హైదరాబాద్,అక్టోబర్14:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు.




# రిజర్వేషన్లు బిసిల హక్కు

### ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు
### కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి
### తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం

హైదరాబాద్,అక్టోబర్14(ఆర్ఎన్ఎ): రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతోకాలంగా వారు రాజకీయంగా అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు.



# మమతా బెనర్జీ బాధ్యతా రాహిత్యం





సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఎపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులువుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మాయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు. పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్

రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

# మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ

### గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయిన మల్లోజుల
### పార్టీ అనుసరిస్తున్న తీరుపై కొంతకాలంగా అసంతృప్తి

ముంబై,అక్టోబర్14: మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన పోలీసులకు లొంగిపోయారు. కొద్దిరోజుల కిందట

తన సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావుకు కిషన్‌జీ పేరుతో వేణుగోపాల్‌రావు ఒక లేఖ రాశారు. అందులో మావోయిస్టు పార్టీ విధానాలపై వేణుగోపాల్‌రావు కొంతకాలంగా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదంటూ మావోయిస్టు పార్టీకి ఆయన రాసిన మరో లేఖ కలకలం రేపింది. దాని తర్వాత ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. అనివార్య కారణాలతో పార్టీని వీడుతున్నానని.. ఇకపై పార్టీలో కొనసాగబోనని ప్రకటించారు. ఈ క్రమంలోనే 60 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. ఆయన రాసిన లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి. నిన్నటి పొరపాట్లను విశ్లేషించుకోవడం ద్వారా నేడు, రేపు వాటిని నివారించడం ఎలాగో మనం నేర్చుకుంటాం. తప్పుల నుంచి గుణపాఠాలు తీసుకోవడం రోగం రాకుండా టీకా తీసుకోవడం వంటిది. విప్లవోద్యమాన్ని కూడా అదే తీరుగా నడిపించగలుగుతాం. ఇది నల్లేరు మీద బండిలా సాగే పని ఎంతమాత్రం కాదు. తీవ్రమైన అధ్యయనం, ఓపికతో, త్యాగాలతో కూడిన విప్లవాచరణ' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీకి ఆయన 22 పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను ఈ నెల 6వ తేదీన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీలో తీవ్రమైన అంతర్గత సంక్షోభం ఉన్నదని, ఆయుధ పోరాటాలను తాతాలికంగా విరమించాలని ఆ లేఖలో కోరారు. దశాబ్దాల తరబడి తప్పుడు విధానాలే తీవ్రమైన నష్టాలకు కారణమని, 'సైన్యం తప్ప రహస్య పార్టీ లేదు' అని ఆయన ఖరాకండిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాతాలికంగా సాయుధ పోరాటాన్ని విరమించి, ప్రజల మధ్యకు బహిరంగంగా వెళ్లాలని ఆయన క్యాడర్‌ను కోరారు.

పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించిన మౌలికమైన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి సైన్యంతో ఉంటే సాధ్యం కాదని వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'విప్లవపార్టీ లేకుండా విప్లవమే లేదు' అనే లెనిన్ సూత్రాన్ని విస్మరించడం వల్ల, మావోయిస్టులకు సైన్యం తప్ప రహస్య పార్టీ లేని స్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతమున్న ఏసీ, డీవీసీ వంటి పార్టీ కమిటీలన్నీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వెంట, సైనిక దుస్తులలో సాయుధులుగా ఉండటం బహిరంగ రహస్యమేనని అన్నారు. వీటిని శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీ నిర్మాణాలుగా పరిగణించలేమని, ఇదే బలహీనత శత్రువుకు పార్టీని నిర్మూలించేందుకు పూర్తి అవకాశాన్ని ఇచ్చిందని పేరొన్నారు. 2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో దండకారణ్యం, బీహార్-జార్ఖండ్‌లలో బేస్ ఏరియాలను నిర్మించే కేంద్ర కర్తవ్యాన్ని చేపట్టడం రెండో వ్యూహాత్మక తప్పిదమని వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ బలాన్ని అతిగా అంచనా వేసి, శత్రువు బలాన్ని తకువ చేసి చూశామన్నారు. 2011 నుండే కిందిస్థాయి కామ్రేడ్స్ ఈ తప్పును సరిదిద్దుకోవాలని కోరినప్పటికీ, సీసీ పట్టించుకోలేదని అన్నారు. ఒక దశాబ్దం పాటు నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా అమరుల రక్తతర్పణం నుండి గుణపాఠాలను తీసుకుందామని పేర్కొన్నారు. రహస్య, చట్టబద్ధ పోరాటాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడంలో సెంట్రల్ కమిటీ పూర్తిగా విఫలమైందని ఇది మూడో తప్పిదమని వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. 2006 నూతన అటవీ చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే భూమి పట్టాలను 'బేస్ ఏరియాలు నిర్మిస్తున్నామనే ధీమాతో' వ్యతిరేకించాం. దండకారణ్యంలోని రైతులకు మన జనతన సరార్‌లే పట్టాలిస్తాయని చెప్పాం, కానీ ఆ పట్టాలకు వ్యవస్థలో గుర్తింపు లేదనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను విస్మరించామని తెలిపారు. ప్రజలు తమ జీవితావసరాల కోసం అనివార్యమైన ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్ని కూడా పార్టీ వ్యతిరేకించడం, ప్రజలు దొంగచాటుగా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి వాటిని పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేరొన్నారు. 'ఇప్పుడు మనకు సానుకూల మార్పు కావాలి. ఉద్యమాన్ని కాపాడుకోవడం, క్యాడర్‌ను రక్షించుకోవడం

కావాలి. అనవసర త్యాగాలకు అంతం పలుకుదాం. నూతన పద్ధతులలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అంటూ మల్లోజుల తన లేఖను ముగించారు. తాను కేంద్ర కమిటీలో 28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు మల్లోజుల తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.



## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

### సిఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత
### ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,అక్టోబరు14: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్‌ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42? రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ మంగళవారం భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరఫున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

## మంత్రుల మధ్య విభేదాలు అబద్ధం

మంగళవారం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. తన శాఖలో బదిలీలు నిబంధనల ప్రకారం జరిగాయని.... ప్రాసెస్ అంతా తానే దగ్గరుండి చూశానని చెప్పుకొచ్చారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని ఉద్ఘాటించారు. కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రలో బీజేపీ, ఏపీలో టీడీపీ ఉన్నా తమ హక్కులను వదులుకోబోమని స్పష్టం చేశారు. బనకచర్ల, ఆల్మట్టిపై తాము నిబంధనల ప్రకారంగ ÷ట్ చేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరిలో నీటి వాటాల కోసం తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే తాము మహారాష్ట్ర వెళ్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసీఆర్ పదేళ్లలో చేసింది ఏమీలేదని ఆక్షేపించారు. కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా... భారతదేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పంటలు పండాయని నొక్కిచెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం రూ.25 వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

చట్టవిరుద్ధం, అని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా ప్రభాకర్ రావు తన క్లౌడ్ డేటా, అలాగే యాపిల్ క్లౌడ్‌లో ఉన్న సమాచారం మొత్తం సిట్‌కు అందించాలన్నది కోర్టు స్పష్టం చేసింది.

అదేవిధంగా, ఆన్‌లైన్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు కూడా సిట్ అధికారులు పొందేలా చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, ఆ సమాచారం సేకరణ సమయంలో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా హాజరై ఉండాలని కూడా కోర్టు సూచించింది. ఇది దర్యాప్తు పారదర్శకతను నిర్ధారించడమేనని పేర్కొంది. తద్వారా, సిట్ అధికారులు ఫోరెన్సిక్ బృందం సమక్షంలో డిజిటల్ ఆధారాలను సేకరించి దర్యాప్తును కొనసాగించవచ్చు. ప్రభాకర్ రావు లేదా ఇతర నిందితులు ఆ సమాచారాన్ని చెరిపేందుకు లేదా మార్చేందుకు యత్నించినట్లు తేలితే, ఆ అంశంపై తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ తీర్పు సిట్ దర్యాప్తుకు మరింత బలం చేకూర్చనుంది. డిజిటల్ ఆధారాలు సేకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు, ఈ కేసులో కొత్త మలుపు తిప్పే అవకాశముందని న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ప్రభాకర్ రావు సిట్ ఆదేశాలను పాటించి వివరాలు సమర్పిస్తారా లేదా అనే అంశం, రాబోయే రోజుల్లో ఈ కేసు దిశను నిర్ణయించనుంది.

## జూబ్లీహిల్స్‌లో బిఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

ఈ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్‌ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు

## బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి, బిఆర్‌ఎస్

రెండు పార్టీల నేతలు కలిసి స్థానిక ఎన్నికలని అడ్డుకున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్‌కి కట్టుబడి 42శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని.. తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిపి ఆమోదించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తూర్పు నియోజకవర్గంలో సీఎంఆర్‌ఎఫ్ నిధులు అందించామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం రూ.200 కోట్ల నిధులను తమ ప్రభుత్వం కేటాయించిందని ప్రకటించారు మంత్రి కొండా సురేఖ. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకి భూమి పూజ చేస్తామని వివరించారు. అర్హులైన లబ్దిదారు లందరికీ రేషన్ కార్డులు అందించామని స్పష్టం చేశారు. త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తామని వెల్లడించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## రిజర్వేషన్లు బిసిల హక్కు

మానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది. బీసీ సంఘాలు 18న నిర్వహించే బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంలో న్యాయం లేదని ఎంపీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ ఆర్. కృష్ణయ్య తెలిపారు. స్టే ఇవ్వడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను లాక్కుందని వ్యాఖ్యానించారు. బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-14 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో రామగిరి,జూలపల్లి,ధర్మారం, మండలాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి రాబోయే 5 నుంచి 10 సంవత్సరాల వరకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనులకు ఎస్.ఎం.సి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) తీర్మానాల ప్రకారం పూర్తి చేయాలని అన్నారు.

పాఠశాలలో స్పష్టమైన మార్పు కనిపించే దిశగా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాత వచ్చే మార్పును ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున సంబంధిత పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు.

జిల్లాలో మంజూరు చేసిన నూతన తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డిసెంబర్ చివరి వరకు తహసిల్దార్ భవనాలు అందుబాటులోకి రావాలని, అవసరమైన మేర నిధులను నేరుగా అందిస్తామని, అనవసరంగా పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.




గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ తీర్మానం ప్రకారం అభివృద్ధి పనులు ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తయ్యేలా చూడాలని, పూర్తి చేసిన పనులకు సంబంధించి ఎంబి రికార్డింగ్స్ నమోదు చేసి వెల్లుల్లి సమర్పించాలని అన్నారు

పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖ పరిధిలో మంజూరైన వివిధ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన కలెక్టర్ చివరి దశలో ఉన్న పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో మరమ్మతు పనుల పురోగతి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ వాటిని సత్వరమే పూర్తి చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ, ఈ.ఈ. పి. ఆర్.గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడ్లు వరద పాలు.. రైతుల కండ్లలో నీళ్లు.. వర్షానికి తడిసిన ధాన్యం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-14(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామం లో కొనుగోలు కేంద్రాల్లో పోసిన వరి ధాన్యం కండ్ల ముందే తడిసి ముద్దాయింది. సర్కారు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన ధాన్యం వరద పాలైంది. ఆరుగాలం కష్టించి కాపాడుకుంటూ చేతికొచ్చిన పంట లో నీరు వచ్చి చేరడం తో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

.అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర చెల్లించాలని వేడుకుంటున్నారు. అయితే మండలంలో నాలుగైదు రోజులుగా చిదురు మొదురు చినుకులు కురుస్తుండడంతో..రైతులు ఆగమవుతున్నారు. కష్టించి పెట్టుబడులు పెట్టి పంట సాగు చేస్తే వర్షానికి తడిసి నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. వాతావరణం మేఘావృతమై చల్లటి గాలులు వీస్తుండడంతో..రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.ధాన్యం రాశుల మీద టార్పాలిన కప్పిన..గాలి వస్తే ఎక్కడ లేచిపోతాయో, ధాన్యం ఎక్కడ తడిచిపోతుందోనన్న భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. ప్రభుత్వం తడిసిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

# తగ్గేదేలే అంటున్న బెల్ట్ షాపులు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-14(అక్షరం న్యూస్)**

తాగేందుకు బుక్కెడు నీరు లేని పల్లెలు ఉన్నాయి. కానీ మందు దొరకని పల్లెలు మాత్రం ఒక్కటి లేదు. పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు, మారుమూల గ్రామాలు మత్తులో జోగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేక మంది బెల్ట్ షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధి పాలవుతున్నాయి. ముస్తాబాద్ మండల కేంద్రంతో సహా గ్రామాల్లో బహిరంగంగానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి.అనుమతి పొందిన వైన్ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిల్లు బెల్టు దుకాణాలకు తరలిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొంటున్నాయి. సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో, బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సాహం ఉందని విమర్శలు వెలువెత్తుతున్నాయి

వైన్ షాపులకు అనుబంధంగా..



మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుండటంతో వైన్ షాపుల నిర్వాహకులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ఒక్కో వైన్ షాపు పరిధిలో కనీసం 30 చొప్పున బెల్టు షాపులు అనుబంధంగా పని చేస్తున్నాయి. తమ టార్గెట్లు చేరుకునేందుకు బెల్టు షాపులను ఏర్పాటు చేయిస్తూ, అక్రమంగా మద్యం అమ్మకాలు సాగించేలా వైన్‌షాపుల నిర్వాహకులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వైన్‌షాపుల నుంచి ఎమ్మార్పీ ధరలకు కొనుగోలు చేస్తున్న బెల్టు షాపుల నిర్వాహకులు ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.20 అదనంగా వసూలు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడ చూసినా బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి

అక్రమంగా సిట్టింగ్‌లు ఏర్పాటు..

బెల్టు షాపుల్లో సిట్టింగ్ ఏర్పాట్లు చేస్తున్నా పట్టించుకొనేవారు లేరు. ఆహార పదార్థాలు తయారు చేస్తూ మందుబాబులకు అందజేస్తున్నారు. బెల్టు షాపుల మధ్య పోటీ పెరగడంతో కస్టమర్లను ఆకర్షించేందుకు ఇళ్లలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్ల మాదిరిగా బెల్టు షాపుల్లో చికెన్, మటన్, గుడ్లు, ఆమ్లేట్, తదితర ఆహార పదార్థాలను వండి అందజేస్తున్నారు

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -14(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరు అయినా రు. 21000వేల రూపాయలు విలువ గల చెక్కును లబ్ధిదారు అయినా బొమ్మేన అంజన్ రావు కు గూడూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చాకలి బాబు అందచేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని

, పేద ప్రజల ఆరోగ్య భద్రతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదనిఅన్నారు.సీఎం సహాయనిధి నీ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అడిగిన వెంటనే సీఎం సహాయనిది చెక్కులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి లకు లబ్ధిదారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు, మాజీ సర్పంచ్ ఎదులూరి కిషన్, బుర్ర సంతోష్, అంజయ్య, అశోక్ వసంత్, సిద్దుల రవి, రాజయ్య,హరీష్ బాబు బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు

## గోదావరిఖనిలో రూ.27 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని చౌరస్తా ప్రాంతంలో రూ.27 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న ఆధునిక షాపింగ్ కాంప్లెక్స్ అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతి, పనుల నాణ్యత, నిర్మాణ వేగం పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "ఈ షాపింగ్ కాంప్లెక్స్ గోదావరిఖని వాణిజ్య అభివృద్ధికి దోహదం చేస్తుంది. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి," అని తెలిపారు. సింగరేణి, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యే సరికి గోదావరిఖని నగర ముఖచిత్రం మారనుందని ప్రజల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మహంకాళి స్వామి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులపై పోలీస్ లకు పిర్యాదు..


**కరీంనగర్/ జమ్మికుంట/అక్టోబర్ 14/అక్షరం న్యూస్:**

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపి నాయకులపై టీఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావులు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్ రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో చిలుముల రామస్వామి, ఎండి జానీ, మొలుగూరి వసంత్, మంద రాజేష్, జే కే, పొనగంటి శ్రీధర్ సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి .

**- వైద్య అధికారిని డాక్టర్ వరుణ**



**కరీంనగర్/ జమ్మికుంట/అక్టోబర్ 14/అక్షరం న్యూస్:**

కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు వావిలాల గ్రామంలోని రైతు వేదికలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్స్ వారికి సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జమ్మికుంట మండల పరిధిలోని ఉద్యోగులు,ఐసిడిఎస్ ఉద్యోగులు, యువకులు, పంచాయతీ కార్యదర్శులు,గ్రామ ప్రజలకు, వివిధ విభాగాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సిపిఆర్ పై అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సులో డాక్టర్ వరుణ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సిపిఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని,కార్డియో పల్మనరీ రీసస్టి టేషన్ (సిపిఆర్) పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉన్నట్లయితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఎలా కాపాడగలమో అనే విషయాన్ని గ్రహిస్తే ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించుటకు వీలు కలుగుతుందన్నారు. గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్స గుండెపోటు లేదా ఇతర అకస్మాత్తుగా సంభవించే సంఘటనల వంటి అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ చేయడం చాలా ముఖ్యమైన విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో , ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఏఈఓ అర్చన, హెల్త్ సూపర్వైజర్ సదానందం,నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, ఫార్మసిస్ట్ రాజశ్రీధర్ రావు, ఏఎన్ఎం రమ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, యూత్ మెంబర్స్, ఆశ కార్యకర్తలు, వివిధ విభాగాల సిబ్బంది, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 14 అక్షరం న్యూస్:**

ఉపాధి హామీ ( ఫీల్డ్ అసిస్టెంట్స్) ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని మంగళవారం మంథనిలో లక్ష్మీ నరసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ అబ్జర్వర్ మాజీ.ఎంపీ జయ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేసిన జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ సభ్యులు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు ఆవాల ప్రసాద్, జనరల్ సెక్రెటరీ వేల్పుల దేవేందర్, ఉపాధ్యక్షులు ముప్పిడి నగేష్, డివిజన్ అధ్యక్షులు అరుకుల రమేష్, మంథని మండల అధ్యక్షులు అర్జున్, రామగిరి మండల అధ్యక్షులు పెరవేణి కొమరయ్య, ఎంజాల సతీష్, కొత్త ప్రవీణ్, వెంకటేష్, మంథని పోశం మొదలగు వారు పాల్గొన్నారు.



## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ నామినేషన్

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఆయన నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపిటీసీలు, సర్పంచులు, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు తెలిపారు.

కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నేతలు మాట్లాడుతూ రాజ్ ఠాకూర్ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి పెద్దల్లి ప్రకాష్ రాజిరెడ్డి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్

### తాత్కలిక బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం

చండీఘడ్,అక్టోబర్14ః: హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నియమించింది. ప్రస్తుతం హర్యానా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా ఓం ప్రకాశ్ సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు రాష్ట్ర డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నతాధికారులు కుల వివక్ష, అవమానాలు, వేధింపులు తట్టుకో లేక హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆయన.. తన సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియా సహా 8 మంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు రాశారు. వారి వేధింపులే తన ఈ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచే కాకుండా.. పూరన్ కుమార్ కుటుంబం నుంచి తీవ్ర ఒత్తిడి పెరిగింది. దాంతో రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియాపై ప్రభుత్వం ఇప్పటికే బదిలీ వేటు వేసింది. అలాగే డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవుపై ప్రభుత్వం పంపించింది. దీంతో కొత్త డీజీపీగా తాత్కాలిక నియామకం అనివార్యమైంది.

రో వైపు అక్టోబర్ 7వ తేదీన ఆత్మహత్య చేసుకున్న పూరన్ కుమార్ కుటుంబం.. తమకు న్యాయం

చేయాలంటూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రముఖ రాజకీయ పార్టీల అధినేతలతో వరుస భేటీ అవుతుంది. ఈ ఆత్మహత్య కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని.. అలాగే పూరన్ కుమార్ మరణించే ముందు పేర్కొన్న ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబం కోరుతుంది. పూరన్ కుమార్ భార్య అమ్నేతి కుమార్.. అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్ సమయంలో..



హర్యానా ముఖ్యమంత్రి నయిబ్ సింగ్ సైనీ సారథ్యంలోని ఉన్నతాధికారి బృందం విదేశాల్లో పర్యటిస్తుంది.

# హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

### చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ

చండీఘడ్,అక్టోబర్14: హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే...తాజాగా మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏఎస్సై సందీప్‌కుమార్ రోహ్‌తక్ సైబర్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్‌పై ఉన్న ఓ అవినీతి కేసును ఆయన దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పూరన్ కుమార్‌పై తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేశారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు రాశారు. పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించింది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఓ ఎఎస్సై ఆత్మహత్య చేసుకోవడం, అందుకు పూరన్ కారణమంటూ పేర్కొనడం కలకలం రేపుతోంది.

## ప్రధాని పర్యటనపై మంత్రి మండిపల్లి సమీక్ష

### ప్రత్యేక బస్సులు ఏర్పాటుకు ఆదేశాలు

అమరావతి,అక్టోబరు14: ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుపై మోదీని ఆయన అభినందించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న జీఎస్టీ నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. ఈ నెల 16న కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఆర్టీసీ ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. ప్రధాని పర్యటన దృష్ట్యా 3,500 బస్సులు సిద్ధం చేయాలని నిర్ణయించారు. కర్నూలు జిల్లా నన్నూరులో నిర్వహించనున్న సభకోసం 3,070 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీశైలం పర్యటన కోసం అదనంగా 150 బస్సులు సిద్ధం చేయనున్నారు. పోలీసులు, భద్రతా సిబ్బంది రవాణా కోసం 80 బస్సులు కేటాయించారు.

# గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు

### రేవంత్ మాటలు నమ్మశక్యంగా లేవు
### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,అక్టోబరు14: గురుకులాకు గ్రీన్ ఛానెల్‌లో నిధులు విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు నీటి మూటలేనా..? అని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. కమిషన్‌లు రావనే ఆయన గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా..? అని విమర్శించారు. హామీలతో మభ్యపెట్టడం, ఆ తర్వాత మాట మార్చడమే రేవంత్ అనుసరిస్తున్న సిద్ధాంతమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. 'రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతన ఉండదనడానికి గురుకులాలకు కేటాయించిన చాలీచాలని నిధులే ఉదాహరణ. రాష్ట్రంలోని 1024 గురుకులాలకు కేవలం రూ.60 కోట్లు కేటాయించి, గోరంతను కొండంతగా చెప్పుకోవడం సిగ్గుచేటు. రూ.12 వేల కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేస్తామని ప్రచారం చేసుకుంటున్న రేవంత్ రెడ్డికి ఆరున్నర లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డలు చదివే గురుకులాలకు కనీసం రూ.100 కోట్లు కేటాయించే మనసు లేదా..?' అని ప్రశ్నించారు. 'కమిషన్లు రావనే గురుకులాలకు నిధులు కేటాయించడం లేదా? మీరు కేటాయించిన చాలీచాలని నిధులతో సిబ్బంది వేతనాలు, మోటార్ల మరమ్మతులు, అత్యవసర పనులు ఎలా సాధ్యం? చిత్తశుద్ధిలేని సమీక్షలతో గురుకులాలకు ఏం ప్రయోజనం? ఒకవైపు సమస్యల వలయంలో గురుకులాలు కొట్టుమిట్టాడుతుంటే తూతూమంత్రంగా సమీక్ష నిర్వహించడం దుర్మార్గం. గురుకులాలకు నిత్యావసరాలు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు? పెండింగ్ లో ఉన్న మెస్ చార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు, స్టిచ్చింగ్ ఛార్జీలు ఎప్పుడిస్తారు? అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు అ÷-దదె బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? నెలలుగా పెండింగ్‌లో ఉన్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు ఎప్పుడిస్తారు?' అని హరీశ్‌రావు నిలదీశారు. గురుకులాల మీద ప్రభుత్వానికి



పట్టింపు ఉంటే విద్యార్థులు ఎందుకు నిరసనలు తెలియజేస్తున్నారు? బడిబాట పట్టాల్సిన విద్యార్థులను, ఆందోళన బాట పట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ మీ 22 నెలల పాలనలో గురుకులాల ఖ్యాతిని దిగజార్చారు. విష వలయాలుగా మార్చారు. అపఖ్యాతిని మూటగట్టుకున్నారు' అని మండిపడ్డారు. 22 నెలలుగా గురుకులాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై అవసరమైన నిధులు విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పర్వతారోహకుడు భరత్ రికార్డు



### మౌంట్ చో ఒయు పర్వతం అధిరోహణ

అమరావతి,అక్టోబరు14:కర్నూలుకు చెందిన 36 ఏళ్ల పర్వతారోహకుడు భరత్ తమ్మినేని అరుదైన ఘనత సాధించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 14 శిఖరాల్లో ఒకటైన చైనాలోని 8,188 మీ ఎత్తున్న మౌంట్ చో ఒయు పర్వతాన్ని అధిరోహించారు. కాగా ఇప్పటికే భరత్ 8 అత్యంత ఎత్తైన పర్వతాలను విజయవంతంగా అధిరోహించినట్లు సమాచారం. తాజాగా మౌంట్ చో ఒయు పర్వతాన్ని ఎక్కి.. ప్రపంచంలోని ఎత్తైన శిఖరాలలో తొమ్మిదింటిని అధిరోహించిన మొదటి భారతీయుడిగా నిలిచాడు.

భరత్ తమ్మినేని మే 2017లో మౌంట్ ఎవరెస్ట్.. సెప్టెంబర్ 2018లో మౌంట్ మనస్లు, మే 2019లో మౌంట్ లోట్సే, మార్చి 2022లో అన్నపూర్ణ, ఏప్రిల్ 2022లో కాంచన్‌జంగా, మే 2023లో మకాలు, అక్టోబర్ 2024లో శిశాపాంగ్మా, ఏప్రిల్ 2025లో మౌంట్ ధౌలగిరి....తదితర 8,000 మీటర్లకు పైగా ఎత్తైన శిఖరాలను అధిరోహించినట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 6.55గంటలకు ట్రెక్కింగ్ ప్రారంభించి, 8.55గంటలకు పర్వత శిఖరాన్ని చేరుకున్నట్లు తెలిపారు. దీంతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 14 శిఖరాల్లో తొమ్మిదింటిని విజయవంతంగా అధిరోహించి..రికార్డు నెలకొల్పారు.

# శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సు రద్దు

### తగ్గ మందు మరణాలతో తమిళనాడు నిర్ణయం






చెన్నై,అక్టోబర్14: శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సును తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ శాఖ రద్దు చేసింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ చేస్తున్న ఆ కంపెనీ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు డ్రగ్స్ శాఖ వెల్లడించింది. కోల్డ్రిఫ్ దగ్గుమందులో ప్రాణాంతకమైన డైఇథలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 21 మంది చిన్నారుల మృతికి కారణమైన ఆ ప్రాణాంతక ఔషధం ఆ దగ్గుమందులో ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు సర్కారు 2011లో శ్రీసన్ ఫార్మసీ కంపెనీకి దగ్గుమందు తయారీకి లైసెన్సు జారీ చేసింది. 2016లో ఆ లైసెన్సుకు రెన్యూవల్ చేశారు. శ్రీసన్ కంపెనీ లైసెన్సు రద్దు చేసి, దాన్ని పూర్తిగా మూసివేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర డ్రగ్ తయారీ కంపెనీలపై తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు శ్రీసన్ ఫార్మసిట్యూకల్స్‌తో పాటు కొందరు డ్రగ్ అధికారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేపట్టింది. మధ్యప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ శాఖ అక్టోబర్ ఒకటో తేదీన తమిళనాడు అధికారులకు ఆ దగ్గుమందుపై అలర్ట్ జారీ చేసింది. కోల్డ్రిఫ్‌తో పాటు అయిదు రకాల ఉత్పత్తులను చెన్నై ల్యాబ్‌లో పరిశీలించారు. దగ్గు సిరప్‌లో ప్రాణాంతకమైన డీఈజీ ఉన్నట్లు గుర్తించారు. అక్టోబర్ 9వ తేదీన మధ్యప్రదేశ్ పోలీసులు కంపెనీ ఓనర్ రంగనాథన్‌ను అరెస్టు చేశారు. 2023లో సరైన రీతిలో తనిఖీలు నిర్వహించని ఇద్దరు తమిళనాడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను కూడా సస్పెండ్ చేశారు.

# ఎపి హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ



న్యూఢిల్లీ,అక్టోబరు14: ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్, కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత బదిలీ అయ్యారు. ఈ ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. కొలీజియం సిఫారసు మేరకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తాజాగా ఆమోదం తెలపగా.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

### ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు
### పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ







చండీఘడ్,అక్టోబర్14: హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో

మాట్లాడుతూ..ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగిం చారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర జిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా ఉండవచ్చు




**-కమిషనర్లు**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) అక్టోబర్ 14 అక్షరం న్యూస్:** జాప్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా కె.గోవర్ధన్ లు అన్నారు.మంగళవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులు, ఉద్యోగులతో "ప్రయాస్" పై అవగాణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ముందుగా కమిషనర్ ఎన్ సి డబ్యు ఎ ఉద్యోగుల రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ 355 పిపిఓ ఆర్డర్స్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు అందజేశారు.ఈ సందర్భంగా సిఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ సిఎం పి ఎఫ్ లావాదేవీలు అన్ని సి-కేర్స్ (సి -కేర్స్) పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నాయన్నారు. ఉద్యోగులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా సిఎంపిఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చని తెలిపారు. సిఎంపిఎఫ్ క్లెయిమ్స్, రివైజ్డ్ పెన్షన్ పై ఉద్యోగులకు అవగాహన కల్పించారు.ఉద్యోగుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. పెన్షన్ సీఎంపిఎఫ్ దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. జీరో పెండింగ్ స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలనీ చెప్పారు.రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సీఎంపిఎఫ్ వివరాలను చూసే సిబ్బంది సీఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం తో పనిచేయాలని, ఉద్యోగుల ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్ లేకుండా చూడాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, డివై పియం వి.సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓ పి.రాజేశం, సివిల్ అధికారి మనోజ్, సిఎంపిఎఫ్ సిబ్బంది కామేశ్వర రావు, అనిత, మనోహర్, ప్రదీప్ రెడ్డి తో పాటు వివిధ గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే

**పోషణ మాసం కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే డా మురళీ నాయక్.**

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 14/అక్షరం న్యూస్ :**






-కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రైతు వేదిక నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ పోషణ మాసం కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో పోషణ్ అభియాన్ పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తుంటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,శిశువులు తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం మరియు పోషకాహార లోపాలపై అవగహన కల్పించారు.ఈ సందర్భంగా పిల్లలకు,గర్భిణీ స్త్రీలకు, తల్లిదండ్రులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.పౌష్టిక ఆహారం లోపం వల్ల రక్త హీనత, జనన బరువు తగ్గుదల మొదలగు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయని చెప్పారు.గర్భిణీ స్త్రీలు సరైన పౌష్టికాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఎలాంటి పోషకాహర లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని,ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఆహారంగా ఇవ్వాలని,తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో దోహద పడతాయన్నారు. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు,శిశువులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహార పదార్థాలను సమయానికి అందజేయాలని అంగన్వాడీ టీచర్లకు మరియు హెల్త్ వర్కర్లకు సూచించారు. పోషకార లోపాలను అదిగమించడానికి అంగన్వాడీ వర్కర్లు మహిళలలో అవగాహన కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్లలో సిబ్బంది కొరత , మౌలిక సదుపాయల సమస్యలు గురించి తన దృష్టికి వచ్చిందని,త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఐదు మంది గర్భిణీ మహిళలకు శ్రీమంతం వేడుక,చిన్నారులకు విద్యాభ్యాసం కార్యక్రమం నిర్వహించబడ్డాయి. ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ఆశీర్వచనాలు అందించి సంతోషాన్ని పంచారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ శిరీష ఎమ్మార్వో వివేక్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,వైద్య అధికారి నంది కిషోర్,వ్యవసాయ శాఖ అధికారి వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న,రావుల మురళీ, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెడిసిసిలో సౌభాగ్య ఎఫ్ డి చేయండి అత్యధిక వడ్డీ పొందండి

**-కేడీసీసీ డిజిఎం వై బ్రహ్మానంద రావు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్టోబర్ 14 అక్షరం న్యూస్:** రామగిరి మండలంలోని ఆదివారంపేట, రాజాపూర్, బేగంపేట గ్రామలలో మంగళవారం ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ కేడీసీసీ బ్యాంకు అధికారులు ఇంటింటా క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు డిజిఎం బ్రహ్మానందరావు మాట్లాడుతూ, కేడీసీసీ బ్యాంకులో డిపాజిట్ చేస్తే ఇతర బ్యాంకుల కంటే అధిక వడ్డీ వస్తుందని, అలాగే సౌభాగ్య ఫిక్స్ డిపాజిట్ పథకం 333 రోజులు కనుక ఎఫ్డి చేసుకుంటే సాధారణ వడ్డీ 8 శాతం అదే విధంగా సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు 8.50 శాతం వడ్డీ ఇస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా ఏడు రోజుల నుండి 30 రోజుల వరకు నాలుగు శాతం సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు 4.50 శాతం అలాగే 31 రోజుల నుండి 90 రోజుల వరకు 5.50% అలాగే సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు ఐదు శాతం వడ్డీ ఇస్తున్నామని అదేవిధంగా 91 రోజుల నుండి 179 రోజుల వరకు 5.50 శాతం అలాగే సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు ఆరు శాతం వడ్డి ఇస్తున్నామని అదేవిధంగా 180 రోజుల నుండి ఒక సంవత్సరం లోపు 6.75 అలాగే సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు 8.10 వడ్డీ ఇస్తున్నామని అలాగే ఒక సంవత్సరం నుండి మూడు సంవత్సరాల వరకు 7.60 అలాగే సీనియర్ సిటిజన్స్ కు మహిళలకు అయితే ఎనిమిది పాయింట్ 8. 10 ఇస్తున్నామని మొత్తం స్థూలంగా మూడు సంవత్సరాల నుండి ఎఫ్ డి చేసుకున్న వారికి 7. 25 7.75 శాతం వడ్డీ వస్తుందని తెలిపారు. అలాగే బంగారు ఆభరణాలపై మా బ్యాంకులోని అన్ని శాఖల ద్వారా ప్రతి గ్రాముకు 7 వేల రూపాయల చొప్పున గరిష్టంగా 25 లక్షల వరకు కేవలం 15 నిమిషాలలో ఒక సంవత్సర కాలపరమితి రుణం మంజూరు చేయబడునని అన్నారు. అదేవిధంగా నగదు డిపాజిట్లపై ఎలాంటి హ్యాండ్లింగ్ చార్జెస్ ఉండవని, ఉచిత అకౌంట్ స్టేట్మెంట్ సదుపాయం ఉన్నదని తెలిపారు. అలాగే మూడు నెలల డిపాజిట్ ఆర్ డి సదుపాయం కలదన్నారు. డిపాజిట్ల పై ఐదు లక్షల వరకు డిఐసిజిసి ఇన్సూరెన్స్ భద్రత ఉన్నదని మరిన్ని వివరాలకు సెంటినరీ కాలనీ కేడీసీసీ బ్రాంచ్ ఈ నెంబర్లో 9121014904 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలోఏజీఎంలు ఎల్ రాజశేఖర్, మహేష్, జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ జి హనుమంతరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ టి రాజు, కెడిసిసి బ్యాంకు సిఎన్ సి బ్రాంచ్ మేనేజర్ ఎల్ గాంధీ నాయక్, అసిస్టెంట్ మేనేజర్ జి సాగర్, ఫీల్డ్ ఆఫీసర్ ఎం దిలీప్ కుమార్ సిబ్బంది ఎస్ శ్రీనివాస్, పి గురుమూర్తి, ఎఫ్ ఎల్ సి తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ డిగ్రీ – పి.జి. కళాశాల ఆధ్వర్యంలో "ట్రినిటీ తరంగ్" ఫ్రెషర్స్ పార్టీ




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 14 అక్షరం న్యూస్**

ట్రినిటీ డిగ్రీ %ు% పి.జి. కాలేజ్, పెద్దపల్లి ఆధ్వర్యంలో "" ఫ్రెషర్స్ పార్టీని సోమవారం రాఘవపూర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాన్ని ట్రినిటీ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, డిగ్రీ విద్యార్థులు భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే కృషి, క్రమశిక్షణ, మరియు స్ఫూర్తితో ముందుకు సాగాలి అని సూచించారు. విద్యారంగం కేవలం ఉద్యోగాలకే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి కూడా మార్గం చూపుతుందని ఆయన తెలిపారు.ట్రినిటీ డైరెక్టర్ శ్రీమతి దాసరి మమతా రెడ్డి గారు విద్య యొక్క విలువ, ప్రాముఖ్యత, మరియు విద్యార్థులు సాధించవలసిన నైపుణ్యాల గురించి విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించి, వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎం. నీథా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం. రామచందర్, బోధనా సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ఆవిష్కరించారు. నృత్యాలు, పాటలు, ఫ్యాషన్ షో వంటి కార్యక్రమాలతో వేదికను సందడిగా మార్చి, కొత్త విద్యార్థులను హర్షాతిరేకంతో ఆహ్వానించారు.మొత్తం కార్యక్రమం ఆనందోత్సాహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# రామగుండం రైల్వేస్టేషన్లో అప్పర్ క్లాస్ వెయిటింగ్ హాల్ ఏసి వెయిటింగ్ హాల్ కోసం వినతిపత్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ విశాల్ అర్జున్ ని సికింద్రాబాద్ లోని డి ఆర్ ఎం కార్యాలయం లో మంగళవారం డి ఆర్ యు సి సి సభ్యులు రామగుండం కు చెందిన అనుమాస శ్రీనివాస్ (జీన్స్) ఆయనకు వినతిపత్రం సమర్పించారు .రామగుండం రైల్వే స్టేషన్ లో ప్రీపెయిడ్ అప్పర్ క్లాస్ వెయిటింగ్ హాల్ మరియు మరియు ప్రీపెయిడ్ ఏసీ ప్రయాణికుల వెయిటింగ్ హాల్ కొరకు విజ్ఞప్తి చేశారు. ప్రీపెయిడ్ కాకుండా సాధారణ స్లీపర్ క్లాస్, ఏసి వెయిటింగ్ హాల్ కొరకు చర్చించడం జరిగింది. ప్రీపెయిడ్ వెయిటింగ్ హాల్ లో అధిక ధరలు ఉండటం వలన ప్రయాణకులు అందులో ఉండడం లేదనీ, గతంలో ఉన్నటువంటి స్కూటర్ పార్కింగ్ టెండర్లో అధిక ధరలు ఉండడంతో అప్పుడు ఉన్నటువంటి కాంట్రాక్టర్ సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వలన మధ్యలోనే వదిలేసి వెళ్లడం జరిగింది. కావున తక్కువ ధరలో టెండర్లు ఇవ్వాలని కోరారు. దీనిపై డివిజనల్ కమర్షియల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే స్కూటర్ పార్కింగ్ , సాధారణ స్లీపర్ క్లాస్ వెయిటింగ్ హాల్ ఏసీ వెయిటింగ్ హాల్ త్వరలో ఏర్పాటు చేస్తామని ఇచ్చారని అనుమాస శ్రీనివాస్ జీన్స్ తెలిపారు.

# క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**-మంథనిలో నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ కార్యక్రమానికి హాజరైన ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 14 అక్షరం న్యూస్**

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.మంగళవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఎంపికలో భాగంగా సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ జయ్ కుమార్, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు లు ముఖ్య అతిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా పార్టీ అధ్యక్షులు నియామకం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు తమ అభిప్రాయాలను అబ్జర్వర్లకు స్వేచ్ఛగా తెలపవచ్చని కార్యకర్తలకు నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని, రామగుండం, పెద్దపల్లి నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు

# పామ్ ఆయిల్ సాగుపై దృష్టి సారించాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 14 అక్షరం న్యూస్**

రైతులు పామ్ ఆయిల్ మరియు ఉద్యానవన పంటల సాగుపై మరింత దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య తో కలిసి, ప్రతి మంగళవారం నిర్వహించే "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి భక్తి శ్రీనివాస్ కొత్తపల్లి గ్రామం నుండి పాల్గొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, "రైతులు సాంకేతికతను వినియోగించి, పంటల వివరణలు కపాస్ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలి. పంటల విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని" సూచించారు. అలాగే, వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లపై, పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ చర్యలపై కూడా వివరించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజన్ ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారి అలివేణి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కల్పన, వినయ్, ప్రశాంత్, పూర్ణచందర్, సువర్చల, రచన తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కట్టెలు కొడుతూ సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి హార్ట్ ఆటాక్ తో మృతి

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 14 అక్షరం న్యూస్**



కట్టెలు కొడుతూ హార్ట్ అటాక్ తో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి చనిపోయిన ఘటన పెద్దపల్లి పట్టణంలోని పెద్దమ్మనగర్ లో మంగళవారం చోటు చేసుకుంది, పెద్దపల్లి 17 వ వార్డ్ కి చెందిన యాదగిరి రాములు వయస్సు 70 నీళ్లు వేడి చేయడానికి అని ఇంటికి ఎదురుగా ఉన్న ఎస్సారెస్పీ కాలువ వైపు వెళ్లి కట్టెలు కొట్టి ఇంటికి సైకిల్ పై వస్తుండగా విపరీతమైన ఆయాసం రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు అటుగా వస్తున్న వాళ్ళు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని అంబులెన్సుకి సమాచారం ఇవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు మృతుడు రాములు సింగరేణిలో 35 సంవత్సరాలు ఉద్యోగం చేసి 10సంవత్సరాల క్రితం రిటైర్డ్ అయ్యాడు ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు రాములు చనిపోవడంతో వారి ఇంట్లో విషాదచయాలు నెలకొన్నాయి

## నేడు దేవునిపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జాతర వేలంపాట



**పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 6 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి జిల్లా దేవునిపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం భక్తుల ఉత్సాహంతో జరిగే కార్తీక మాస ఉత్సవాల సందర్భంగా ఆలయ ఆదాయ వనరులైన పలు హక్కులను వేలం ద్వారా కట్టబెట్టనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ముద్దసాని శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025 సంవత్సరానికి సంబంధించిన నింకా బజారంగ వేళయు ప్రథమ వేలం అక్టోబర్ 15వ తేదీ ఉదయం 11 గంటలకు దేవాలయ ప్రాంగణంలో నిర్వహించబడుతుందని తెలిపారు. భక్తులు మరియు ఆసక్తిగల వ్యక్తులు నిర్దేశిత నిబంధనల మేరకు పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

వేలం వివరాలు ఈ విధంగా ఉన్నాయి:

| క్రమంవివరము | డిపాజిట్ రుసుము | వేలం తేదీ అక్టోబర్ 15బీ |
|---|---|---|
| 1లడ్డూ, పులిహోర ప్రసాదాల హక్కు | ?50,000 | |
| 2పూజా, ప్రతిమల ప్రకాశాల హక్కు | ?50,000 | |
| 3పేలాలు, పుట్నాల స్టాళ్ల హక్కు ?10,000 | | |

భక్తులు రూ.100 విలువ గల స్టాంప్ పేపర్‌పై దరఖాస్తు చేసుకుని, నిర్దేశిత తేదీల్లో డిపాజిట్ రుసుము చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని కార్యనిర్వాహణ అధికారి తెలిపారు. వేలం పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, భక్తులు ఆలయ అభివృద్ధికి భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. వేలం నిబంధనలు ఆలయ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, వాటిని పరిశీలించి మాత్రమే పాల్గొనాలని సూచించారు.

### ..డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

### లిలికలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో భేటీ అవ్వాలి

### లిలిబెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సిఎం.




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 14 అక్షరం న్యూస్**

బకాయిల కోసం తరగతి గదుల నుంచి పిల్లలను బయటకు పంపితే కఠిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద ప్రైవేటు పాఠశాల యాజమాన్యులు వారి బడులలో చదివే విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులకు గురి చేయడానికి వీలు లేదని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు ప్రభుత్వం చెల్లిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు కట్టమని అడగటం లేదా విద్యార్థులను బయటకు పంపడం వంటి వాటికి పాల్పడితే తీవ్రంగా పరిగణించి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల నుంచి విద్యార్థులను బయటికి పంపడానికి వీలు లేదని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్లు వెంటనే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యులతో సమావేశమై పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కు ఏదైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా రంగం పై ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం క్రమ పద్ధతిలో విడుదల చేస్తుందని, బకాయిల కోసం విద్యార్థులను అవమానించినట్లు ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. తరగతి గదిలో నుంచి పిల్లలను బయటకు పంపిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ జాబితాను కలెక్టర్ల సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో జరుగుతున్న పాఠ్యాంశాల బోధన, అక్కడ ఉన్న వసతులను సైతం పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్ తో బెస్ట్ అవైలబుల్ స్కూల్ కింద ఎంఓయూ చేసుకునే సమయంలోనే ఫీజులను దృష్టిలో ఉంచుకొని పిల్లలను ఇబ్బంది పెట్టకూడదు అనే కండిషన్ ఉంటుందని అన్నారు. పిల్లలను బయటకు పంపడం రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కును నివారించడమేనని దీనిని తీవ్రంగా పరిగణించాలని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. పిల్లలను ఇబ్బందులకు గురిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంతో పాటు ఆ పిల్లలను అవసరమైతే మరో బెస్ట్ అవైలబుల్ స్కూలుకు వెంటనే ట్రాన్స్ ఫర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లిలిమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,లి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దసరా తర్వాత పిల్లల అటెండెన్స్ గమనించాలని , పాఠశాలలు చేస్తున్న ఇబ్బందుల కారణంగా పిల్లలు వెళ్లడం లేదని అన్నారు. రాష్ట్రంలో చాలా చోట్ల పిల్లలు ధర్నా చేసే పరిస్థితి ఉందని, దీనిని కలెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే నివారించాలని, సంబంధిత పాఠశాల యాజమాన్యులతో చర్చించి పిల్లలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ...ఆశ నోడల్ సూపర్వైజర్‌ల సమీక్షా సమావేశం

**పెద్దపల్లి, అక్టోబర్ 14 :**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఈరోజు ఆశ నోడల్ సూపర్వైజర్‌ల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాతా ఆరోగ్య మరియు పోషణ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలను గర్భధారణ ప్రారంభమైన మొదటి మూడు నెలల్లోనే నమోదు చేయాలని సూచించారు. వీరికి నిర్దేశిత సమయాల్లో అవసరమైన అన్ని వైద్య పరీక్షలు చేయించాలన్నారు. ప్రసూతి సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ప్రాధాన్యమివ్వాలని, వాటిలో లభించే ఉచిత టిఫ్ఫా స్కాన్, రక్తపరీక్షలు, ప్రత్యేక గదులు, 24 గంటల వైద్యుల పర్యవేక్షణ, ప్రసూతి శిక్షణ పొందిన సిబ్బంది వంటి సౌకర్యాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షల కోసం మరియు ప్రసూతి నిమిత్తం "102" వాహన సేవను ఆశల ద్వారా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. అలాగే ప్రతిరోజూ జరాల సర్వేలు నిర్వహించి, అనుమానిత కేసులను పట్టణ ఆరోగ్య కేంద్రాలకు పంపించి, ఉచితంగా "టీ హబ్" ద్వారా రక్తపరీక్షలు చేయించవచ్చని వివరించారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని క్షయ వ్యాధి నిర్ధారణ కోసం పరీక్షలు చేయించాలన్నారు. అవసరమైతే ఎక్స్‌రే పరీక్షలు చేసి తగిన చికిత్స అందించాలన్నారు. అదేవిధంగా ఎన్.సీ.డి. స్క్రీనింగ్‌లు క్రమంగా నిర్వహించి, రక్తపోటు, మధుమేహం ఉన్నవారికి సకాలంలో మందులు అందించాలన్నారు. ప్రతి రోగికి రెగ్యులర్ ఫాలోఅప్ తప్పనిసరి అని డా. వాణిశ్రీ చెప్పారు. బుధవారం, శనివారాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. లక్ష్యాలను చేరుకోని సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు.

# థింక్-పేర్- షేర్ విధానంపై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

### ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### లిలిఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్-14 అక్షరం న్యూస్**



థింక్-పేర్- షేర్ విధానం పై ఉపాధ్యాయులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు థింక్-పేర్- షేర్ విధానం పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలో మౌనంగా ఉండేవాళ్ళు, ఇన్ యాక్టివ్ గా ఉండే విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేస్తూ మంచి బోధన అందించేందుకు థింక్ పేర్ షేర్ విధానం అమలకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. థింక్-పేర్- షేర్ విధానం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేయడానికి ముందు ఉపాధ్యాయులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వారికి ఉన్న ప్రతి అనుమానాలను శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. థింక్-పేర్- షేర్ విధానం వల్ల మౌనంగా ఇన్ ఆక్టివ్ గా ఉండే విద్యార్థులు ఎక్కువ మాట్లాడే వాళ్ళు అందరికీ సమానంగా మాట్లాడే అవకాశం కలిగిస్తుందని అన్నారు. బోధనలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు క్రమంగా మెరుగవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేత అరికెపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా.



**శేరిలింగంపల్లి అక్టోబర్ 14 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతూ, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, ప్రజాసేవే తన ధ్యేయము అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న... జననేత అరికెపూడి గాంధీ ఆయురారోగ్యాలతో ఇలాంటి జన్మ వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆయనకు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా.

# జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో బ్రహ్మ రెడ్డి

## -గతంలో జనగామ జిల్లా స్థాయిలో అన్నం బ్రహ్మ రెడ్డికి అనుభవం..



**జనగామజిల్లా,జఫర్ గడ్, అక్టోబర్14, అక్షరంన్యూస్:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్ష పదవికి జఫర్ గడ్ మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మ రెడ్డి దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన వర్గీయులు తెలిపారు.గత 25 సంవత్సరాల నుండి రాజకీయాల్లో అంకితభావంతో పని చేస్తూ కార్యకర్తల కష్ట సుఖాల్లో వారికి తోడుగా ఉంటూ ఎలాంటి ఆపద వచ్చినా కానీ వారి వెంట ఉండి వారికి ధైర్యాన్నిస్తూ ముందుకు తీసుకెళ్లే గొప్ప మనసున్న నాయకుడు అన్నం బ్రహ్మారెడ్డి. గతంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్గ రైతులకు ఎన్నో మెరుగైన సౌకర్యాలను మార్కెట్ కమిటీ అభివృద్ధిలో గతంలోనే తన మార్క్ ను చూపించారు. జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులుగా కూడ పని చేసి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం దిశగా తన మార్క్ ను చూపించారు.తన సొంత గ్రామం అయినా జనగామ జిల్లా తమ్మడపల్లి(జి) గ్రామంలో దాదాపు 60 మంది నిరుపేదల వివాహానికి తన సొంత ఖర్చులతో మేన మామగా పుస్తె, మట్టెలు సహాయం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పలు పేర్లను పరిశీలనలో ఉన్నప్పటికీ ప్రజల్లో నిరంతరం ఉంటూ వారి కష్టసుఖాల్లో ముందుంటూన్నా అన్నం బ్రహ్మ రెడ్డి పేరు ముందు వరుసలో నిలుస్తుంది. జనగామ రాజకీయాల్లో గతంలో అనుభవం అందరిలో పరిచయం ఉన్న వ్యక్తిగా అన్నం బ్రహ్మ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువత అన్ని రంగాల్లో ముందుండా లని వారిని వెన్ను తట్టి ప్రోత్సహిస్తు న్నారు.కార్యకర్తలు,ప్రజలు కూడ అన్నం బ్రహ్మ రెడ్డికి డీసిసి అధ్యక్ష పదవి ఇస్తే మరింత కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బలంగా ఉంటుంది అని వారి అభిప్రాయం. ఏది ఏమైనా అన్నం బ్రహ్మ రెడ్డి తోడుగా ఉంటే కష్టసుఖాల్లో ముందు ఉంటారని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల అభిప్రాయ పడుతున్నారు.



# ఏసీబీ వలలో సర్వేయర్

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -14(అక్షరం న్యూస్ )**

భూ సర్వేకు సంబంధించిన రిపోర్టు ఇవ్వడానికి లంచం తీసుకుంటూ సర్వేయర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓ వ్యక్తి నుండి 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా సిరిసిల్ల సర్వేయర్ వేణును ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇరుకుల ప్రవీణ్ కు చిన్న బోనాలలో 3 ఎకరాల భూమిని సర్వే చేయడం కోసం సర్వేయర్ వేణు 30 వేల రూపాయలు డిమాండ్ చేయగా, బాధితుడు ఇరుకుల ప్రవీణ్ కరీంనగర్ లో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.మొదట సర్వేయర్ కు 10వేల రూపాయలు అప్పజెప్పాడు. తర్వాత పంచనామా సర్టిఫికెట్ కోసం మరో 20వేల రూపాయలు ఇస్తుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు, సర్వేయర్ వేణు ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖలో వరుసగా సర్వేయర్ లపై ఏసీబీ దాడులు జరగడం కలకలం రేపుతున్నాయిమొన్న మే నెలలో ఎల్లారెడ్డిపేట సర్వేయర్ పట్టుబడగా, నేడు సిరిసిల్ల సర్వేయర్ వేణు ఏసీబీ ట్రాప్ లో పట్టుబడటం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు జిల్లాలో ఏసీబీ అధికారుల దాడులు జరుగుతున్నా మరో వైపు పలు డిపార్ట్ మెంట్ ల అధికారుల తీరు మారడం లేదన్న విమర్శలు వస్తున్నాయి

# హామీల పేరుతో మోసం..ముస్తాబాద్ లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-14(అక్షరం న్యూస్)**

హామీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ నాయకులు పిలుపునిచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు తో కలసి

బాకీ కార్డులు విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఆచరణ సాధ్యంకాని హామీలిచ్చి మోసం చేసిందన్నారు.అనంతరం నాయకులు మాట్లాడుతూఇచ్చిన హామీలు నెరవేర్చే వరకూ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని ప్రజలు, శ్రేణులను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఈ కార్డులను చూపించి, తమ బాకీ తీర్చాలని ఒత్తిడి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి.. కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారుఈ ప్రభుత్వం ఇరువై రెండు నెలలుగా ఉద్దెర ఖాతా నడిపిస్తున్నదని, ప్రజలందరికీ బాకీ ఉందని చెప్పారు. కాంగ్రెస్ మోసాలపై ప్రజల్లో చైతన్యం తెచ్చి, ఆ పార్టీ నాయకులను నిలదీసేలా బీఆర్ఎస్ పనిచేస్తున్నదని చెప్పారు. అందుకే ఇంటింటికీ బాకీ కార్డులు పంపిణీ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓట్ల కోసం మీ ఇండ్ల కు వచ్చే కాంగ్రెస్ నాయకులను బాకీ కార్డు లు చూపించి నిలదీయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు అక్కరాజు శ్రీనివాస్ శీలం జానాభాయి,బీ ఆర్ ఎస్ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు,గూడూరి భరత్, యూత్ అధ్యక్షుడు శీలం స్వామి కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్,మహిళా నాయకురాళ్లు, డబ్బేడ రేణుక, కుర్ర సావిత్రి, స్వర్ణ లత, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు, డబ్బేడ రాజు, కోడె శ్రీనివాస్, దొరగోళ్ల బాలయ్య,పడిగే ఆంజనేయులు, ప్యాక్స్ డైరెక్టర్ గన్నే నర్సింలు, చెక్కపల్లి రాజు, శ్రీనివాస్, పూస బాలయ్య,వంగూరి దిలీప్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్, రేపాక బాల్ నర్స్, నర్సింలు అనిల్, నరేష్,పొట్లపల్లి కిషన్ .. పాల్గొన్నారు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంథని క్యాంప్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులతో మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ



**పెద్దపల్లి ప్రతినిధి అక్టోబర్ 14 అక్షరం న్యూస్**

మంథని పట్టణంలోని మంథని గోదావరి బ్రిడ్జి పనులను మరియు శ్రీపాద రింగ్ రోడ్డు పనులను సంబంధించి ఆర్ అండ్ బి, రెవెన్యూ అధికారులను, కంపెనీ ప్రతినిధులను మంత్రి క్యాంప్ కార్యాలయంలో రివ్యూ లితెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు అధికారులతో రివ్యూ తీసుకోవడం జరిగింది.గోదావరి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, శ్రీపాద రింగ్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి వేగవంతం చేయాలని అధికారులను, బ్రిడ్జ్ మరియు రోడ్డు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. 4.50 కోట్లతో మంజూరైన ఆర్ అండ్ బి అతిథిగృహానికి స్థల సేకరణ చేయాలని, వెంటనే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారులి మంథని మున్సిపాలిటీలో 10 కోట్ల తో మంజూరైన అన్ని కులాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్స్ కు స్థలం లేని వాటికి వెంటనే ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి వారికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనులు చేసుకోవడానికి అందజేయాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. మంథనిలో హమాలీ సంఘం మరియు ఆటో నడుపుకుని ఆటో కార్మికులకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి వారికి ఇంటి నిర్మాణం చేసుకునే విధంగా ఖాళీ స్థలాలను గుర్తించాలని తెలిపారులిఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ, రెవెన్యూ డివిజన్ అధికారి, ఎమ్మార్వో, %జీజు%, కంపెనీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

# నవజాత శిశువుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలివే!

వర్షాకాలం వచ్చిందంటే చ్ఛాలు పిల్లలు పదే పదే అనారోగ్యానికి గురి అవుతుంటారు. అందుకే ఈ వర్షాకాలంలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా తప్పకుండా కొన్ని టిప్స్ పాటించాలంట. అవి ఏవో ఇప్పుడు చూద్దాం.వర్షాకాలంలో నవజాత శిశువుల విషయంలో తల్లిదండ్రులు చాలా భయపడిపోతుంటారు. ఎందుకంటే ఈ సమయంలో వారు పదే పదే అనారోగ్యానికి గురి అవుతారు. అందుకే వారి విషయంలో తప్పకుండా ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని చెబుతుంటారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా ఇంటి శుభ్రత, ఆహారం, నిద్ర విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలంట.వర్షాకాలంలో అప్పుడే పుట్టిన పిల్లలకు తప్పకుండా ప్రతి రెండు లేదా మూడు గంటలకు ఒకసారి పాలు ఇవ్వాలంట. అంతే కాకుండా వారికి పాలు సరిపోయాయో లేదో కూడా చూడాలంట. ఎందుకంటే కొన్ని సార్లు పిల్లలు పాలు తాగిన తర్వాత కూడా వేళ్లు చప్పరించడం వంటి పనులు చేస్తుంటారు. ఇది వారి ఆకలికి సంకేతం కావచ్చు. అందువలన వారికి సరిపడ పాలు పట్టాలి. దాదాపు 24 గంటల్లో ఎనిమిది నుంచి 12 సార్లు పాలు పట్టాలంట.ఇక చాలా మందిలో వర్షాకాలంలో శిశువుకు ఎన్నిసార్లు స్నానం చేయించాలి. రోజుకు రెండు సార్లు స్నానం చేయించడం మంచిదేనా ? కాదా అనే అనుమానం ఉంటుంది. అయితే అప్పుడే పుట్టిన చిన్న పిల్లలకు వారానికి కనీసం మూడుసార్లు స్నానం చేయించాలంట.ముఖ్యంగా బొడ్డు తాడు తెగిపోయే వరకు, టబ్‌లో స్నానం చేయడానికి బదులుగా స్పాంజ్ బాత్ ఇవ్వడం చాలా మంచిదంట. తేమతో కూడిన వాతావరణం వలన కొన్ని సార్లు పిల్లల నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. అందువలన ప్రతి తల్లి ఈ విషయంలో చాలా జాగ్రత్త తీసుకోవాలంట. క్రమం తప్పకుండా మీ బిడ్డ నిద్రపోయేందుకు వెచ్చటి వాతావరణం సృష్టించాలి. మెత్తటి వెచ్చటి వస్త్రాల్లో పడుకోబెట్టాలి.



# గోల్డెన్ వాటర్.. అమృతం కన్నా పవర్‌ఫుల్..

ఉదయం తీసుకునే మొదటి ఆహారం లేదా పానీయం.. మీ ఆరోగ్యం భవిష్యత్తులో ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారం తిన్నా.. లేదా పానీయం తాగినా మీరు రోజంతా చురుగ్గా ఉంటారు.. కానీ మీరు మీ రోజును జంక్ ఫుడ్ లేదా అనారోగ్యకరమైన పానీయాలు, పదార్థాలతో ప్రారంభిస్తే, వ్యాధులు వెంటనే చుట్టుముడుతాయి.. ఉదయం తీసుకునే మొదటి ఆహారం లేదా పానీయం.. మీ ఆరోగ్యం భవిష్యత్తులో ఎలా ఉంటుందో నిర్ణయిస్తుంది. మీరు ఖాళీ కడుపుతో ఆరోగ్యకరమైన ఆహారం తిన్నా.. లేదా పానీయం తాగినా మీరు రోజంతా చురుగ్గా ఉంటారు.. కానీ మీరు మీ రోజును జంక్ ఫుడ్ లేదా అనారోగ్యకరమైన పానీయాలు, పదార్థాలతో ప్రారంభిస్తే, వ్యాధులు వెంటనే చుట్టుముడుతాయి.. కానీ ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఆరోగ్యకరమైన ఆహారం అంటే ఏమిటి.. ఆరోగ్యకరమైన పదార్థాలను ఎలా తీసుకోవాలి.. అనే దానిపై తరచూ సందేహం ఏర్పడుతుంటుంది.. అయితే.. తేలికైన పానీయాలు, ఆహారం అన్ని ఆరోగ్యానికి మంచివేనని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.. ప్రకృతి ప్రసాదించిన మొక్కలు, సహజ పదార్థాలు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి.. అలాగే.. ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఈ కథనంలో పసుపు నీరు ప్రయోజనాలు ఏంటి..? ఖాళీ కడుపుతో తీసుకుంటే.. శరీరానికి ఎలాంటి ప్రయోజనం చేకూరుస్తుంది..? అనే వివరాలను తెలుసుకుందాం..పసుపు అనేది భారతీయ వంటశాలలలో ఉపయోగించే ఒక సాధారణమైన పదార్థంగా భావిస్తారు.. కానీ పసుపు చాలా శక్తివంతమైన మసాలా దినుసు.. దీనిలో ఉండే కర్కుమిన్ శాస్త్రీయంగా యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, రోగనిరోధక శక్తిని పెంచేదిగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పసుపును ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో తీసుకుంటే, దాని ప్రయోజనాలు మరింత పెరుగుతాయి. ఆయుర్వేదం %- % సైన్స్ రెండూ పసుపు నీరు ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుందని ధృవీకరిస్తున్నాయి. ఢిల్లీ ప్రభుత్వ ఆయుర్వేద విభాగంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.పి. పరాశర్.. దీని గురించి ప్రయోజనాలతోపాటు.. ఎన్నో విషయాలను చెప్పారు .గోరువెచ్చని పసుపు నీరు శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. జీవక్రియను చురుగ్గా ఉంచుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల మీరు రోజంతా తేలికగా ఉన్నట్లు అనిపిస్తుంది.పసుపులో ఉండే లక్షణాలు జీర్ణ ఎంజైమ్‌లను సక్రియం చేస్తాయి.. ఇది ఆహారాన్ని త్వరగా, సరిగ్గా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ప్రేగులను శుభ్రపరచడంలో కూడా సహాయపడుతుంది.పసుపులో ఉండే కుర్కుమిన్ శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఇది బ్యాక్టీరియా వైరస్లతో పోరాడటానికి సహాయపడుతుంది. పసుపు నీటిని రోజూ తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు నివారిస్తాయి.పసుపు జీవక్రియను వేగవంతం చేస్తుంది. కొవ్వు కణాలు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. గోరువెచ్చని నీరు, నిమ్మకాయతో కలిపి తీసుకుంటే, ఇది బొడ్డు కొవ్వు (బెల్లీ ఫ్యాట్) ను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.చర్మాన్ని స్పష్టంగా ప్రకాశవంతంగా చేస్తుందిపసుపులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇది చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచుతుంది. ఇది మొటిమలు, మచ్చలను వదిలించుకోవడానికి కూడా సహాయపడుతుంది. చర్మం సహజంగా మెరుస్తూ ఉంటుంది.వాపు కీళ్ల నొప్పి నుండి ఉపశమనం పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కీళ్ల వాపు, ఆర్థరైటిస్, కండరాల నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఉదయం పసుపు నీరు తాగడం వల్ల



శరీరంలో వాపు ప్రతిస్పందన తగ్గుతుంది.పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యం అవుతాయని , చెడు కొలెస్ట్రాల్ (%ాణూ%) తగ్గుతుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది డయాబెటిక్ రోగులకు ప్రయోజనదకరంగా ఉండవచ్చు (కానీ వైద్యుడిని సంప్రదించడం అవసరం).కలిగించే ఎంజైమ్‌లను అడ్డుకుంటుంది. అదే సమయంలో, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ నివేదిక ప్రకారం పసుపులో యాంటీఆక్సిడెంట్, రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు ఉన్నాయని, ఇవి క్యాన్సర్ గుండె జబ్బులతో పోరాడటానికి సహాయపడతాయని పేర్కొంది. దీనితో పాటు, ఆయుర్వేద పరిశోధన కూడా పసుపును “సహజ యాంటీబయాటిక్”గా పరిగణిస్తుంది. ఇది శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది.ఒక కప్పు గోరువెచ్చని నీటిలో అర టీస్పూన్ పసుపు పొడి (సేంద్రీయమైనది) కలపండి. మీకు కావాలంటే, నిమ్మరసం చిటికెడు నల్ల మిరియాలు కూడా జోడించవచ్చు (నల్ల మిరియాలు కర్కుమిన్ ప్రభావాన్ని పెంచుతాయి). దీనితో పాటు, పచ్చి పసుపును నీటిలో గట్టిగా కలపండి. కొన్ని నిమిషాలు మరిగించి చల్లబరచండి. ఆ తర్వాత వడకట్టి త్రాగండి. కొంతమందికి పసుపు అలెర్జీ కావచ్చునని డాక్టర్ పరాశర్ అంటున్నారు. అలాంటి వారితోపాటు.. ఏమైనా సమస్యలతో బాధపడుతుంటే.. వైద్యుల సలహా మేరకు మాత్రమే పసుపును తీసుకోవాలని సూచిస్తున్నారు.

# బిజినెస్

## డిజిటల్ గోల్డ్ లాగా డిజిటల్ సిల్వర్ కొంటారా? ప్రాసెస్ సింపుల్!




బంగారంతోపాటు వెండి ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే రాబర్ట్ కియోసాకి లాంటి ఆర్థిక నిపుణులు భవిష్యత్తులో వెండి ధరలు మరింత పెరుగుతాయని, బంగారం కంటే వెండిలోనే ఎక్కువ ఇన్వెస్ట్ చేయమని సలహా ఇస్తున్నారు. మరి వెండిలో వెండిలో ఇన్వెస్ట్ చేయడం ఎలా? ఇప్పుడు తెలుసుకుందాం. డిజిటల్ గోల్డ్ లాగానే డిజిటల్ సిల్వర్ ను కూడా కొనుగోలు చేయొచ్చు. ఫ్యూచర్ లో పెరిగే వెండి ధరల ద్వారా మీరు లాభపడాలి అనుకుంటే ఇలాంటి డిజిటల్ ఇన్వెస్ట్ మెంట్స్ బెటర్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు. అయితే డిజిటల్ సిల్వట్ లో ఇన్వెస్ట్ చేయడం చాలా సింపుల్. ఇంట్లో కూర్చొని కూడా వెండిని కొనుగోలు చేయవచ్చు. డిజిటల్ సిల్వర్ లో పెట్టుబడి పెట్టడానికి మీరు సిల్వర్ ఈటీఎఫ్( లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అదెలాగంటే.. ప్రాసెస్ ఇదే..సిల్వర్ ఈటీఎఫ్ అంటే సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్. ఇది ఒక రకమైన మ్యూచువల్ ఫండ్ లాంటిది. దీని వాల్యూ వెండి ధరలు అనుగుణంగా మారుతుంది. సిల్వర్ కొనుగోలు చేయడం కోసం మీరు సింపుల్ గా ఏదైనా ట్రస్టెడ్ మ్యూచువల్ ఫండ్ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోండి. అక్కడ మ్యూచువల్ ఫండ్స్ విభాగంలోకి వెళ్లి సెర్చ్ బార్ లో సిల్వర్ ఈటీఎఫ్ అని టైప్ చేయండి. అక్కడ నిప్పాన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్, హెచ్ డీఎఫ్ సీ సిల్వర్ ఈటీఎఫ్, కొటక్ సిల్వర్ ఈటీఎఫ్.. ఇలా పలు కంపెనీల ఈటీఎఫ్ లు కనిపిస్తాయి. వాటిలో మీకు నచ్చిన దాన్ని సెలక్ట్ చేసుకుని మీకు నచ్చినంత అమౌంట్ తో ఇన్వెస్ట్ చేయొచ్చు. రేటుని బట్టి మీకు యూనిట్స్ ఇవ్వబడతాయి. సిల్వర్ ఈటీఎఫ్ లు వెండి విలువను బట్టి మారుతుంటాయి. వెండి ధర పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు ఫండ్ రేటు కూడా మారుతుంటుంది. ఇక ఈటీఎఫ్ ద్వారా వెండిలో ఇన్వెస్ట్ చేస్తే మీరు స్వచ్ఛమైన వెండిలో ఇన్వెస్ట్ చేసినట్టే. లాంగ్ టర్మ్ లో లాభాలు కోరుకునే వాళ్లు ఓపికగా ఎదురుచూస్తే.. రాబోయే నాలుగైదు ఏళ్లలో వెండి ధరలు పెరిగినప్పుడు వాటిని తిరిగి అమ్మేసుకోవచ్చు. లేదా మరిన్ని ఏండ్లు ఉంచుకోవచ్చు.

## మీ ఇంట్లో వైఫై ఉందా? మిగిలిన డేటాను ప్రభుత్వానికి అమ్మి డబ్బు సంపాదించొచ్చు! ప్రాసెస్ సింపుల్!




ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో వైఫై కనెక్షన్ ఉంటుంది. అయితే వైఫైలో లభించే డేటా లిమిట్ ని ఎవరూ పూర్తిగా ఉపయోగించుకోరు. చాలా డేటా వేస్ట్ అయిపోతుంటుంది. అయితే ఇలా మిగిలిపోయే డేటాని ప్రభుత్వానికి అమ్మొచ్చని మీకు తెలుసా? దీనికై ప్రత్యేకంగా ఒక పథకం ఉంది. ఆ వివరాలన్నీ ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం ఇంటర్నెట్ అవసరం బాగా పెరిగిపోయింది. ప్రతి చిన్న పనికీ ఇంటర్నెట్ కావాల్సి వస్తుంది. అయితే ఇప్పటికీ ఇంటర్నెట్ యాక్సెస్ లేని వాళ్లు కూడా చాలామంది ఉన్నారు. ఇలాంటి వాళ్లకు చేయూతనివ్వడం కోసం ప్రభుత్వం పీఎంవాణి అనే పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా మీ వైఫైను ఇతరులకు షేర్ చేస్తూ డబ్బు సంపాదించొచ్చు. పీఎం వాణి పథకం ద్వారా వైఫై యూజర్లు వారి వై-ఫై నెట్‌వర్క్‌ను ఇతర ప్రజల కోసం షేర్ చేయడం ద్వారా ఆదాయం పొందొచ్చు. మీ ఇల్లు లేదా దుకాణంలో వై-ఫై ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే.. మీరు దాన్ని ప్రభుత్వ రిజిస్టర్ సిస్టమ్‌తో కనెక్ట్ చేసుకోవాలి. తద్వారా మీ డేటాను అమ్ముకోవచ్చు. డిజిటల్ ఇండియా మిషన్ లో భాగంగా టెలికాం శాఖ ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించింది. మీకు ఒక రౌటర్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే.. పబ్లిక్ డేటా ఆఫీస్ కింద మీ డీటెయిల్స్ ను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత మీ నెట్‌వర్క్ పబ్లిక్ వై-ఫైగా యాక్టివేట్ అవుతుంది. తద్వారా సాధారణ ప్రజలు మీ నెట్‌వర్క్‌కు కనెక్ట్ అవుతారు. అలా మీ డేటే యూసేజ్ ను బట్టి మీకు కమీషన్ లభిస్తుంది. రిజిస్ట్రేషన్ ఇలా..మీరు ఈ పథకంలో జాయిన్ అవ్వాలి అనుకుంటే యాప్‌లో పబ్లిక్ డేటా ఆఫీస్‌గా దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత మీకు ఐడీ వస్తుంది. తర్వాత మీరు మీ వై-ఫై రౌటర్‌ను నమోదు చేసి, నెట్‌వర్క్‌ను పబ్లిక్ గా లైవ్ చేయాలి. దీనికి ఎలాంటి లైసెన్స్ అవసరం లేదు. ఇది ఒక పబ్లిక్ సర్వీస్ లా పరగణిస్తారు. దానికై ప్రభుత్వం మీకు కమీషన్ రూపంలో కొంత ఆదాయాన్ని ఇస్తుంది.

## ఇదేందయ్యా ఇదీ.. మరీ ఇంత తక్కువనా..





విమానం ఎక్కాలనే మీ కల నిజం చేసుకోవడానికి ఇది మంచి సమయం. దీపావళి సందర్భంగా ఇండిగో ఎయిర్‌లైన్స్ అదిరిపోయే ఫ్లయింగ్ కనెక్షన్స్ సేల్ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ స్పెషల్ సేల్‌లో దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్ల రేట్లు కేవలం రూ. 2,390 నుంచే మొదలవుతున్నాయి. ఈ ఆఫర్ అక్టోబర్ 17 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫ్లైట్ ఎక్కాలని ఎవరికి ఉండదు.. జీవితంలో ఒక్కసారైనా విమానం ఎక్కాలనేది చాలా మంది కల. కొంతమంది ఆర్థిక ఇబ్బందులతో వెనకడుగు వేస్తుంటారు. అయితే ఇప్పుడు అతి తక్కువ ధరకే ఫ్లైట్‌లో వెళ్లొచ్చు. దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల కోసం ఇండిగో ఎయిర్‌లైన్స్ బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఫ్లయింగ్ కనెక్షన్స్ సేల్ పేరుతో స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ సేల్‌లో దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్లను అతి తక్కువ ధరకే బుక్ చేసుకునే అద్భుత అవకాశం లభిస్తుంది. ఈ ప్రత్యేక సేల్ అక్టోబర్ 13న ప్రారంభమై అక్టోబర్ 17 వరకు కొనసాగుతుంది. ఈ ఆఫర్‌లో బుక్ చేసుకున్న టిక్కెట్లపై నవంబర్ 1, మార్చి 31, 2026 మధ్య ప్రయాణించవచ్చు. దేశీయ టిక్కెట్ రేట్లు కేవలం రూ.2,390 నుండి ప్రారంభమవుతుండగా.. అంతర్జాతీయ ఫ్లైట్ టిక్కెట్లు కేవలం రూ.8,990 నుంచి అందుబాటులో ఉంటాయి. ఇండిగో దాదాపు 90 దేశీయ, 40 కి పైగా అంతర్జాతీయ నగరాలను అనుసంధానించే 8,000కి పైగా మార్గాల్లో ఈ ఆఫర్‌ను అందిస్తోంది. ఈ ఆఫర్ ఇండిగో నిర్వహించే విమానాలకు మాత్రమే వర్తిస్తుంది. కోడ్‌షేర్ లేదా డైరెక్ట్ విమానాలకు కాదు. టిక్కెట్ బుకింగ్‌లు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్‌ను ఇతర ఇండిగో ప్రమోషన్‌లు లేదా డిస్కౌంట్‌లతో కలపడానికి వీలు లేదు. బుకింగ్ చేసుకున్న టిక్కెట్లను మార్చుకోవడం లేదా తిరిగి చెల్లించడం సాధ్యం కాదు. మార్పులు చేయాలంటే ఇండిగో నిబంధనల ప్రకారం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ ఆఫర్ గ్రూప్ బుకింగ్‌లకు వర్తించదు. సాధారణంగా పండుగల సమయంలో విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి. ఈ సమయంలో ఇండిగో అందించే ఈ ఆఫర్ ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ గమ్యస్థానాలకు ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తోంది

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వర్షాకాలంలో పొరబాటున కూడా ఈ ఆహారాల జోలికి వెళ్లకండి..

### -లేదంటే లేనిపోని చిక్కుల్లో పడతారు



సగటు మధ్య తరగతి ఇంట్లో సమయానికి కూరగాయలు లేకపోయినా పప్పు మాత్రం తప్పనిసరిగా ఉంటుంది. మాంసాహారం తీసుకోని వారికి శరీరంలోని ప్రొటీన్ల లోపాన్ని తీర్చే ఏకైక మార్గం పప్పు మాత్రమే.అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆహారంలో వీటిని తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు.పప్పులు పోషకాలతో నిండి ఉంటాయి. ప్రొటీన్, పీచుతో పాటు మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఐరన్ వంటి వివిధ మినరల్స్ పప్పులలో లభిస్తాయి. పప్పులు తినడం వల్ల శరీరంలో పోషకాహార లోపం తలెత్తదు. పప్పులు తింటే ఆరోగ్యానికి నష్టమేమీ ఉండదు. కానీ వర్షాకాలంలో మాత్రం వీటిని తినకూడదు. విచిత్రంగా అనిపించినా ఇది నిజం. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ కింది 3 రకాల పప్పులు అస్సలు ముట్టుకోకూడదు.వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే గ్యాస్, గుండెల్లో మంట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు సంభవించవచ్చు. కంది పప్పు తినడం వల్ల కూడా ఇలాంటి సమస్యలు రావచ్చు. పప్పులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరంలో పీచుపదార్థం పెరిగితే అజీర్తి సమస్య వస్తుంది. కడుపు ఉబ్బరం సమస్యలు వస్తాయి. శరీరంలో అసౌకర్యం ఏర్పడుతుంది.రాజ్మాను బాగా ఉడకబెట్టి తినకపోతే జీర్ణ సమస్యలు వస్తాయి. ఈ పప్పులలో ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాపర్, పొటాషియం ఉంటాయి. వర్షాకాలంలో రాజ్మా తినడం వల్ల అజీర్ణం ఏర్పడుతుంది. చాలా మంది శనగలు ఉడికించి, లేదంటే మొలకెత్తించి తినడానికి ఇష్టపడతారు. వర్షాకాలంలో ఈ పప్పు తినకపోవడమే మంచిది. శనగలు లాభదాయకంగా ఉన్నప్పటికీ, ఈ సీజన్లో వాటిని తినడం వల్ల గ్యాస్, ఉబ్బరం సమస్యలు వస్తాయి.

## పుష్కలమైన పోషకాలు..! తప్పుగా తింటే మాత్రం..




చియా విత్తనాలు పోషక మూలకాల నిధి. వాటిలో విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దీని వినియోగం అనేక సమస్యల నుండి శరీరానికి ఉపశమనం కలిగించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.దీన్ని రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం తీసుకోవడం ద్వారా, జీర్ణక్రియ నుండి బరువు నియంత్రణ వరకు మీరు అద్భుతమైన ప్రయోజనాలను పొందుతారు. చియా సీడ్స్‌లో ఉండే ఒమేగా 3, కాల్షియం, ఫైబర్, ప్రొటీన్, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో, ఎముకలను బలోపేతం చేయడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో, మెదడుకు పదునుపెట్టడంలో, చర్మం, జుట్టుకు సంబంధించిన సమస్యలను దూరం చేయడంలో చాలా మేలు చేస్తాయి. చియా విత్తనాలను ఎలా తినాలో చాలా మందికి తెలియదు. కానీ, రాత్రిపూట చియాసీడ్స్ నీటిలో నానబెట్టి, ఉదయం పూట ఖాళీ కడుపుతో తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.చియా విత్తనాలు కడుపుకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను పటిష్ఠం చేయడంతోపాటు అనేక వ్యాధులను నివారిస్తాయి. చియా విత్తనాలు తగినంత మొత్తంలో ఫైబర్ కలిగి ఉంటాయి. ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలలో మీకు చాలా ప్రయోజనాన్ని ఇస్తుంది. జీర్ణవ్యవస్థను పటిష్టంగా ఉంచడానికి, చియా గింజలను రాత్రిపూట నీటిలో నానబెట్టి తినడం మంచిది.చియా విత్తనాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నీటిలో నానబెట్టిన చియా గింజలను తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు, వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది. చియా సీడ్స్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అనేక వ్యాధుల నుంచి కాపాడుతుంది. మీరు ఊబకాయం సమస్యతో పోరాడుతున్నట్లయితే, చియా విత్తనాలను ఖచ్చితంగా తినాలంటున్నారు నిపుణులు. ఇది తక్కువ క్యాలరీ కంటెంట్‌ను కలిగి ఉంటుంది. దీంతో మీకు ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. చియా గింజల వినియోగం శరీరంలో కొవ్వు కట్టర్‌గా పనిచేస్తుంది.

బొడ్డు కొవ్వుతో పోరాడుతున్న వారికి చియా విత్తనాల వినియోగం కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం నీటిలో నానబెట్టిన చియా గింజలను తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో చా లా మేలు జరుగుతుంది.చియా గింజల్లో ఉండే కాల్షియం ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దీని వినియోగం ఎముకలకు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధి వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. చియా గింజల్లో తగినంత కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ మీ ఎముకలను దృఢంగా ఉంచుతాయి.

# నియోజకవర్గానికి రూ.10.62కోట్ల ఈజీఎస్ నిధులు..

**•కూనంనేని కృషితో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు..**

**•త్వరలో పనులు ప్రారంభించి రహదారుల సమస్యను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే కూనంనేని**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / అక్టోబర్ 14 / అక్షరం న్యూస్ –

కొత్తగూడెం నియోజకవర్గం లో వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నిర్మించిన గ్రామీణ ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులు ప్రజలకు అందుబాటులోకి రాగా, మరికొన్ని రహదారులు నిర్మాణ దశల్లో వున్నాయని. ఇటీవల రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకంలో నియోజకవర్గానికి మరో రూ.10.62కోట్లు మంజూరయ్యాయని నియోజకవర్గంలోని పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ నిధులతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరగనుంది అని అన్నారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గ్రామీణ రహదారుల నిర్మాణంపై ప్రేత్యక ద్రుష్టి సారించడం జరిగిందని, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి వసతి వంటి సమస్యలపై ప్రేత్యక ద్రుష్టి సారించి దశలవారీగా పరిస్కరిస్తున్నామన్నారు. గడిచిన ఇరవై నెలల కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యనబైశాతం మేర రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, తాజాగా విడుదలైన రూ.10.62కోట్లతో మిగిలిన పనులు ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తా మన్నారు. త్వరలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కూనంనేని తెలిపారు.

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో పదసంచలనం (రూట్ మార్చ్)



కరీంనగర్/జమ్మికుంట/ అక్టోబర్ 14/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జమ్మికుంట ఖ%శీ%డ ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ నుండి పురవీధుల గుండా స్వయం సేవకులు కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఖ%శీ%డ కార్యవాహ దాసరి రవీందర్, డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య, ప్రధానవక్త దేవుని మురళి, 200 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ ప్రజలు మంగళహారతులు, పువ్వులతో స్వాగతం పలుకుతూ హిందూ ధర్మ స్థాపనకై పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ ప్రపంచ దేశాల లో ముందు ఉందని అన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవు

**•జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్**

**•అక్రమంగా ఇద్దరిపై తరలిస్తున్న ఇద్దరు పై కేసు నమోదు**



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 14/అక్షరం న్యూస్:

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సి ఐ గోధుమ దగ్గర తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జిలా అనిల్ కుమార్, తాళ్లపల్లి నవీన్ ల పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. మానేరు ప్రవాహ చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సిరిసిల్ల సర్వేయర్

**•బాధితుడు నుండి 30 వేలు డిమాండ్ చేసిన సర్వేయర్**



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ అక్టోబర్ 14 (అక్షరం న్యూస్): సిరిసిల్లలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సిరిసిల్ల ఎమ్మార్వో కార్యాలయంలో సర్వేయర్ గా పనిచేస్తున్న వేణు బాధితుడు ఇరుకుల్ల ప్రవీణ్ వద్ద నుండి 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదవ వార్డు చిన్న బోనాల గ్రామంలో బాధితుడు ఇరుకుల్లా ప్రవీణ్ కు మూడు ఎకరాల భూమి ఉన్నది. సర్వే నిమిత్తం సర్వేయర్ వేణును సంప్రదించగా వేణు 30 వేల రూపాయలు డిమాండ్ చేయగా అందుకుగాను ప్రవీణ్ మొదటగా పదివేల రూపాయలు ఇచ్చి సర్వే పూర్తి అయిన తర్వాత 20 వేలు సర్వేయర్ వేణు అసిస్టెంట్ సూర్య వంశీ తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. ఇరుకుల్ల ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి వేణును పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలోనే సర్వేను వేణును అసిస్టెంట్ సూర్య వంశీ ని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తము ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. గతంలో ఈ సర్వేయర్ పై పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సమాచారం.

# కోర్టులో హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్

మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 14/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండలం వెంక్య తండకు చెందిన బానోత్ సురేష్ 25, 2018సంవత్సరంకి సంబంధించిన కేసు న%శీ%. 73/2018 యు/ఎస్ 506, 509 ఐపిసి నందలి నేరస్థుడు కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న అతడిపై మహబూబాబాద్ అడిషనల్ జె ఎఫ్ సి ఎం కోర్ట్ జడ్జి ఎన్ బి డబ్ల్యూ వారెంట్ జారీ చేయగా, మంగళవారం కేసముద్రం పోలీసులు అతడిని పట్టుకొని మహబూబాబాద్ కోర్టు లో హాజరు పరిచి,మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలుకు పంపినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.మరొక కేసు 2021 సంవత్సరం కి సంబంధించిన కేసు న%శీ%144/2019 యు/ఎస్ 324 ఐపిసి నందలి నేరస్థుడు కేసముద్రం గిర్ని తండకు చెందిన ఆంగోత్ బద్రు 35 కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న అతడిపై మహబూబాబాద్ అడిషనల్ కోర్ట్ జడ్జి ఎన్ బి డబ్ల్యూ వారెంట్ జారీ చేయగా, మంగళవారం కేసముద్రం పోలీసులు అతడిని పట్టుకొని మహబూబాబాద్ కోర్టులో హాజరు పరిచి,మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు జైలుకు పంపినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

## షీ టీం భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం( ఏ హెచ్ టి యు) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.





మహబూబాబాద్ /కేసముద్రం అక్టోబర్ 14/అక్షరం న్యూస్ :- కేసముద్రం పిఎస్ పరిధి మహబూబాబాద్ రూరల్ సబ్ డివిజన్ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,కేసముద్రం పిఎస్ పరిధిలోని గవర్నమెంట్ జూనియర్ పాలిటెక్నిక్ కాలేజ్ అండ్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు షీ టీం,భరోసా, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ( ఏ హెచ్ టి యు ) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద సంయుక్తంగా విద్యార్థిని విద్యార్థులతో లతో మాట్లాడుతూయువత చెడు అలవాట్లకు లోను కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలి అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు.వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి.మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం.విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు.అలాగే

మహిళలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని,అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు:

అత్యవసర నంబర్: 100, షీ టీం వాట్సాప్ నెంబర్ : 8712656935

సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ:1930

అలాగే, విద్యార్థినిలు టీ సేఫ్ యాప్ ఉపయోగించడం ద్వారా ప్రయాణాన్ని సురక్షితంగా చేసుకోవచ్చని,

సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, మహిళా %డ% బాలల రక్షణ చట్టాలు గురించి మరియు మైనర్ డ్రైవింగ్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల కేదముద్రం ప్రిన్సిపల్ మల్లికార్జున గారు, జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ ఇన్చార్జి జి శ్రీనివాస్,కాలేజీ అండ్ స్కూల్ లెక్చరల్స్, షీ టీం, సిబ్బంది ఏఎస్ఐ సుధాకర్, హెచ్ సి సుధాకర్ డబ్ల్యు పీసీ అరుణ,పార్వతీ భరోసా, రేణుకా, రేణుకా మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీకి ఎంపికైన దాసోహం ఆరాధ్య



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 14, అక్షరం న్యూస్. సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దాసోహం ఆరాధ్య, ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 11న జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 14, విభాగంలో ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ పొందారు , ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనందుకు విద్యార్థిని ఆరాధ్య ను పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కాసు షో రెడ్డి అభినంధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, చదరంగం క్రీడతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, పట్టుదల పెరిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్తారని అన్నారు.

## నేటి నుంచి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)అక్టోబరు 14: మండలంలో ఈ నెల 15 నుండి నవంబరు 14 వ తేది వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి ఎస్.కె. అసీఫ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుండి 17 వరకు కోమల్ల, రఘునాథపల్లి, నిడిగొండ గ్రామాలలో, 18 నుండి 20 వరకు గోవర్ధనగిరి, భాంజీపేట, పతేషాపూర్, 21 నుండి 23 వరకు కుర్చపల్లి. వెల్లి, ఇబ్రహీంపూర్, 24 నుండి 27 వరకు అయ్యవారిగూడెం, ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారయణపురం, 28 నుండి 30 వరకు ఆశ్వరావుపల్లి, కంచనపల్లి, ల క్షితండ, నవంబరు 1 నుండి 4 వరకు గబ్బెటతో పాటు మిగిలిన గ్రామాలు, 5 నుండి 14 వరకు మండలంలోని మిగిలిన గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయబడునని. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆవులు, గెదేలకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని కోరారు

## పోయిన సెల్ ఫోన్ ను రికవరి చేసిన బాధితులకు అప్పగించిన ఎస్ ఐ దీకొండ రమేశ్




ఓదెల/పెద్దపల్లి అక్టోబర్ 14(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న పిట్టల మహేష్ఆనే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఇమెయిల్ నెంబర్లను క్రైమ్ పోర్టల్ ద్వారా వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ రికవరీ చేశారు. సెల్ ఫోన్ ను పోలీసు స్టేషన్ లో బాధితునికి అప్పగించడం అప్పగించారు ఆపిల్ మొబైల్ విలువ సుమారు రూ.45,000/- ఉంటుందని తెలిపారుఎవరైనా సెల్ ఫోన్ వెంటనే కంప్లైంట్ చేయాలని దాని ద్వారా ఆ సెల్ ఫోను కనిపెట్టి అప్పగించడం జరుగుతుందని అన్నారు.

## ఉద్యమకారుడు డొంకెన రవికి సన్మానం



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 14(అక్షరం న్యూస్)

ప్రజా ప్రభుత్వంలో ఉద్యమకారులకు న్యాయం జరగాలి అని

జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిచిన అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రముఖ న్యాయవాది , సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకుడు డొంకెన రవి తాజాగా పెద్దపల్లి జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులు అవ్వగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారుఈ సందర్భంగా మాట్లాడుతూ డొంకెన రవి న్యాయ రంగంలో అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల న్యాయ హక్కుల కోసం శ్రమిస్తున్నారని,ఆయన నియామకం పెద్దపల్లి జిల్లాకి గర్వకారణమని, సమాజానికి సేవ చేయాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన ఒక ప్రేరణ అన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం మరియు పెన్షన్ సదుపాయం కల్పించాలని స్థానిక సంస్థ ఎన్నికల్లో మరియు కాంగ్రెస్ పార్టీలో ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు అమరవీర స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద తమ మిత్రుడు డొంకెల రవి కి ఘనంగా సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో బత్తుల శంకర్ , డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ , ఉపాధ్యక్షులు చర్లపల్లి సురేష్ గౌడ్ , కందుల అశోక్ పటేల్ ,గుర్రాల వీరేశం ,దామ సదయ్య , లలిత ఠాగూర్ , పొల్లూరి స్వామి , మూల మల్లేశం , కేశవరెడ్డి , పుల్లూరి ప్రేమ్ సాగర్ , గడ్డంలక్ష్మి , భద్రయ్య తదితరులు పాల్గొన్నారు...

## ఎన్ టి పి సి లో గెలుపొందిన బి ఎం ఎస్ నేతలను అభినందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ ఎన్ టి పి సి రామగుండం లో గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన బిఎంఎస్ నేతలను మంగళవారం ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్చుందర్రావు అభినందించారు. 35 సంవత్సరాల తర్వాత గెలిచి బిఎంఎస్ నాయకులను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారిని ప్రశంసిస్తూ కార్మికుల కోసం పనిచేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో బిఎంఎస్ జెండా ఎగురవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ అనుబంధ ఎన్టిపిసి కార్మిక సంఘం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి సాగర్ రాజు, సత్యనారాయణ రెడ్డి, పోగుల స్వామి రంజిత్, మహేష్, ఉపేందర్ రెడ్డి, గాండ్ల కొమురయ్య, బాలయ్య, శ్రీనివాస్ గౌడ్, కందుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. బి ఎం ఎస్ తరఫున బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావును నాయకులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వెంకటేష్ నేతకాని బిజెపి జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు

### కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబర్14 తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలిచ్చింది. తప్పిపోయిన పిల్లల కేసులను పర్యవేక్షించ డానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది.

# అత్యంత కొలహాలంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ





- **అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు**
- **రాబోయే 2,3 నెలలలో మరో 3,500 ఇందిరమ్మ ఇల్లు**
- **ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) అక్టోబర్ 14 :కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని, అందుకే సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు మంగళవారంస్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణి కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.


ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 256మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే డిఆర్ డిపి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వ్యవసాయ మోటార్లను పంపిణి చేశారు.

ఈ సందర్భంగాఎమ్మెల్యే ఈ సందర్భంగాకడియం శ్రీహరి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని పేద ప్రజల స్వంత ఇంటి కళను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రంలో 22వేల 500కోట్ల రూపాయల ఖర్చుతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టిందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 3వేల 500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 3360ఇళ్లకు మంజూరు పత్రాలు అందజేశామని అందులో 95శాతం ఇల్లు పనులు ప్రారంభమై వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. రాబోయే 2,3 నెలలలో మరో 3,500ఇల్లు రాబోతున్నాయని అర్హులైన వారు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హత కలిగిన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు, అనంతరంఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షపాతిగా నిలిచిందని అన్నారు, మహిళలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాయకత్వంలో ఆ ప్రాంతం అభివృద్ధి దిశగా సాగుతోందన్నారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి 1,075 కోట్లతో నియోజకవర్గంలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఎంపీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనగామ, హన్మకొండ జిల్లాల హౌసింగ్ పీడీలు మాత్రు నాయక్, హరికృష్ణ, స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, డిఈలు, ఏఈలు, ఎంపిడివోలు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## బిజెపి నాయకుని మరణానికి కారణమైన పోలీసులను సస్పెండ్ చేయాలి...



దాడులు పెరిగిపోతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే బిజెపి కార్యకర్తలు నాయకులు ఎవరు భయపడకూడదని తగిన బుద్ధి చెప్పే సమయం వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో బిజెపి బలం పెరుగుతున్నందువల్ల కాంగ్రెస్ పార్టీ భయపడి ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నదని విమర్శించారు. పోలీస్ వ్యవస్థ వల్ల బిజెపి ఒక మంచి కార్యకర్తలు కోల్పోయిందని అన్నారు. బిజెపి నాయకులకు కార్యకర్తలకు బిజెపి అండ ఎప్పుడు ఉంటుందని అన్నారు. ఒక పేద కుటుంబం నుంచి ఎదిగిన మధుకర్ ఆత్మహత్యకు కొందరు ప్రజాప్రతినిధులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడదామని బెదిరించరాని, వారిని వెంటనే అరెస్టు చేయాలని, తప్పుడు కేసులు పెట్టిన పోలీసులను కూడా సస్పెండ్ చేయాలని

### కాంగ్రెస్ నాయకులు అరెస్టు చేయాలి...

### రామగుండం సిపి కి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఫిర్యాదు

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ మంచిర్యాల జిల్లాలో ఎన్నంపల్లి బిజెపి అధ్యక్షుడు మధుకర్ ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయాలని, తప్పుడు కేసు పెట్టి విచారణ జరిపిన పోలీసులను సస్పెండ్ చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో కమిషనర్ అంబర్ కుమార్ జాకు ఆయన ఫిర్యాదు చేశారు.






అనంతరం ఆయన కమిషనరేట్ బయట విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వ్యవహారిన్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తలపై నాయకులపై

ఆయన డిమాండ్ చేశారు. బాగా పోలీస్ కమిషనరేట్ వద్ద బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు వెంట జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని గోమాస శ్రీనివాస్ సునీల్ రావు వెంకన్న మీస అర్జున్ రావు రావుల రాజేందర్ కోమల మహేష్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## దేశీయ పర్యటక వ్యయం, జాతీయ గృహ ప్రయాణాలపై ఎన్.ఎస్.ఓ సర్వే.




సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 14, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో జాతీయ గణాంక శాఖ పథకాల అమల్లో భాగంగా దేశీయ పర్యటక వ్యయం, జాతీయ గృహ ప్రయాణాలపై మంగళవారం అధికారులు సర్వే నిర్వహించారు. దేశీయ పర్యాటక వ్యయం పై నిర్వహించే సర్వేతో పర్యటన వ్యయ సమాచారం ఆధారంగా, సాటిలైట్ అకౌంట్ తెరిచి ట్రావెల్ టూరిజం డెవలప్మెంట్ ఇండెక్స్ రూపొందించి పర్యాటక మంత్రిత్వ శాఖకు అందిస్తామని అధికారులు తెలిపారు. దేశంలో మొదటిసారి నిర్వహిస్తున్న జాతీయ గృహ ప్రయాణ సర్వేతో ప్రజా రవాణా వినియోగంపై పూర్తి సమాచారం లభించేలా ప్రజల ప్రయాణ సమాచారం సేకరించి రైల్వే మంత్రిత్వ శాఖకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ప్రణాళిక, ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికై నివేదికను రూపొందిస్తామని, తెలిపారు. సేకరించిన కుటుంబ సమాచారాన్ని ఎక్కడ బహిర్గతం చేయకుండా అభివృద్ధి ప్రణాళిక విధాన నిర్మాణానికి ఉపయోగిస్తారని, కావున ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాకేష్, ఎం.పీ.డీ.వో. దివ్యదర్శన రావు, ఎం.పీ.ఎస్.ఓ. భవాని, గణాంక శాఖ అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, శ్రీనాథ్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ కాజా ముజాహిద్దీన్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, కారోబార్ వెంకటేష్, పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## 19న గోదావరిఖని జవహర్లాల్ స్టేడియంలో దీపావళి ఉత్సవాలు...

**అలీ, శివారెడ్డి బుల్లెట్ భాస్కర్ హాస్యవల్లరి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పట్టణంలో అక్టోబర్ 19న జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఘనంగా దసరా, దీపావళి ఉత్సవాలు %-% 2025 నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటల నుండి ఈ వేడుకలు వైభవంగా ప్రారంభమవనున్నాయి. మునుపెన్నడూ లేని విధంగాఈ ఉత్సవాలు రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో, సింగరేణి యాజమాన్యం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, ఎన్టిపిసి సంస్థల సహకారంతో అట్టహాసంగా నిర్వహించనున్నారు. ఈఉత్సవాల్లో భాగంగా ప్రముఖ సినీ, టీవీ కళాకారులు పాల్గొని సందడి చేయనున్నారు.ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి,హాస్యనటుడు అలిగాయని గీతా మాధురి , బుల్లెట్ భాస్కర్జబర్దస్త్ జట్టు సభ్యులు అనసూయ, బాబా భాస్కర్, ఇతర కామెడీ ఆర్టిస్టులుఅదనంగా, ప్రేక్షకులను అలరించేందుకు గోవింద డ్యాన్స్ టీం ప్రత్యేక నృత్య ప్రదర్శన ఇవ్వనుంది.వారి ప్రదర్శనలతో పాటు, స్థానిక బృందాల పాటలు, డ్యాన్స్లు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగనున్నాయి. పిల్లలు, మహిళలు పాల్గొనే ఆటలు, పోటీలు కూడా ఏర్పాటు చేశారు.పిల్లల ప్రత్యేక వినోదంఉత్సవ ప్రాంగణంలో పిల్లల కోసం ఫన్ గేమ్స్, పటాకుల ప్రదర్శన, అలాగే పలుకుల పూల స్టాల్లు, ఆకర్షణీయ ఎగ్జిబిషన్లు కూడా అందుబాటులో ఉంటాయి.ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రామగుండం ప్రజలు, సింగరేణి ఉద్యోగులు, యువత, మహిళా సంఘాలు అందరూ పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## మోసాల కాంగ్రెస్ పార్టీకి ప్రజలతో వాతలు తప్పవు

**శ్రీకాంత్ గౌడ్**



ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 14(అక్షరం న్యూస్)–

బీసీలను మోసాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలతో వాతలు పెట్టుడు తప్పదని హెచ్చరించిన కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్

ఈ సందర్భంగాఓదెలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే మోసానికి ప్రతిరూపం అని బీసీ రిజర్వేషన్లతో మోసం తేటతెల్లమైంది.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 42% శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికల నిర్వహించాలి.రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట ప్రేమ చూపిస్తుంది.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకం ఆడుతూ చెల్లిని జీవో ఇచ్చి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా బీసీ కులాలు తిరగబడతారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కుల్చుతారని హెచ్చరించారు.బీసీ బిడ్డల నోటికాడి బుక్కను గుంజుకోవద్దని, బీసీ రిజర్వేషన్లతో నయవంచన చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఎన్నికల్లో 6 గ్యారెంటీలతో ఒకసారి మోసం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీసీ రిజర్వేషన్లతో మరోసారి మోసం చేశారని ఇలానే తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ఉంటే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో నూకలు చెల్లావని..మరో 25 సంవత్సరాల అయినా అధికారం రాదని హేచ్చరించారు .లి

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

హైదరాబాద్,అక్టోబర్14( : సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి..

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు.**



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 14, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవడంపై ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్,మామిడిపల్లి బాపయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య ఆందోళన వ్యక్తం చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 57 వేల దళితులపై,దాడులు జరిగినట్లు వారు ఆరోపించారు. సమాజంలో దళితులు అత్యున్నత పదవులలో ఉంటే ఓర్వలేక సీ.జే.ఐ. గవాయిపై బూటూ విసిరి దాడి చేయడం, హేయమని చర్య గా వర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మంచరామి గ్రామంలో ఏర్పాటు చేసేందుకు జెండా గద్దె నిర్మాణం చేస్తే, మంచరామి గ్రామానికి చెందిన ఇతర కులాల వ్యక్తులు రాత్రికి రాత్రే జెండా గద్దెను ధ్వంసం చేయడం,తో అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చేయలేదని, స్వయంగా ఉన్నత అధికారులే అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయరాదని జి.వో జారీ చేయడం తమకు ఆవేదన కల్గించిందని అన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతూ, దళితులను అణిచివేస్తున్నారని, ముఖ్యమంత్రి కి ఈ విషయాన్ని ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. వెంటనే వంచరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని,వారు డిమాండ్ చేశారు.ఈ సంఘటన పై నిరసన తెలియచేస్తూ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య, చిలుక రాజేశం, రామస్వామి, శంకర్, రాజేశం, తిప్పారపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ ప్రైవేటీకరణ రద్దు చేయాలని వినతి పత్రం



ఓదెల/. పెద్దపల్లి అక్టోబర్ 14(అక్షరం న్యూస్)

ఓదెల రైల్వే స్టేషన్ ను ప్రైవేటీకరణ రద్దుచేసి సౌత్ సెంట్రల్ రైల్వే ప్రభుత్వ పరం చేయాలని అదేవిధంగా వివిధ రైలు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని రైల్వే డివిజన్ జిఎం ఆర్ గోపాలకృష్ణన్ మరియు ఏటీఎం ను కలిసి వినతి పత్రం ఇచ్చిన సీనియర్ బిజెపి నాయకులు తాటికొండ కృష్ణమాచార్యులు ఈ సందర్భంగా తాటికొండ కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ఓదెల రైల్వే స్టేషన్ 2024 నుండి 25 వరకు 5923099 రూపాయల టికెట్ ఆదాయం వచ్చిందని రైల్వే శాఖ చెప్పిన విషయం తెలిసింది ఈ నేపథ్యంలో ఈ రైల్వే స్టేషన్ ను సినిమా పేరుతో ప్రపంచానికి పరిచయం కూడా చేయడం జరిగింది మరి ఇలాంటి రైల్వే స్టేషన్ చూస్తే ఎంతటి దీన పరిస్థితి ఉందో చెప్పగానే చెప్పొచ్చు ఎందుకంటే ఓదెల జనాభా 12 వేల పైచిలుకు చుట్టూ 3 మండలాల ప్రజలు ఈ రైల్వే స్టేషన్ నుండి ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు అదేవిధంగా ఈ రైల్వే స్టేషన్ పరిధిలోనే తెలంగాణ మరో శ్రీశైలం గా విరజిల్లుతున్న ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి అనేక రాష్ట్రాల నుండి భక్తులు ఈ రైల్వే స్టేషన్ ద్వారానే వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు అదేవిధంగా టీచర్లు ప్రభుత్వ ఉద్యోగులు విద్యార్థులు ఇతర ఉద్యోగులు ఈ రైల్వే స్టేషన్ ద్వారానే వస్తున్నారని ఇంత పెద్ద జనాధారణ కలిగిన ఈ రైల్వే స్టేషన్ ను ప్రైవేటీకరణ రద్దుచేసి ప్రభుత్వ పరం చేసి టికెట్ కంప్యూటర్ ఈ కరణ. చేయాలని అదేవిధంగా ఈ రైల్వేస్టేషన్లో మంచినీటి సౌకర్యం ప్రయాణికులు ఉండటానికి ప్లాట్ఫారంపై షెడ్లు నిర్మించాలని అమృతభారత్ పథకంలో 33 కోట్లతో స్టేషన్ అభివృద్ధి చేయాలని రిజర్వేషన్లు లూప్ లైన్ సిగ్నల్ పార్కింగ్ ప్లాట్ఫారం నిర్మించాలని అదేవిధంగా కరీంనగర్ తిరుపతి ఎక్స్ప్రెస్ జి టి ఎక్స్ప్రెస్ ఓదెల రైల్వే స్టేషన్ లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు రైల్వే డివిజన్ జిఎం ఆర్ గోపాలకృష్ణన్ ఏజీఎం సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు సహకరిస్తామని తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు తాటికొండ కృష్ణమాచార్యులు తాటికొండ వెంకటేశ్వర్లు పిల్లి తిరుపతి పాల్గొన్నారు.

# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ



టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి ‘మన శంకర వరప్రసాద్ గారు‘ అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.

## ధమకు పోటీగా వస్తోన్న 'ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్ స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్య ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. సికిందర్ ప్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ప్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు. ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని గట్టింగా కోరుకుంతుంది రష్మిక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టాస్తారే చూడాలి.



# మిత్రమండలి కుటుంబ కథా చిత్రం








ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు.చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి. అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగోలేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే, నేను పరుగెడుతూనే ఉంటా. పరుగెత్తడంలోనే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం‘ అన్నారు.

## సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక

ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.



## 23న ఓటిటిలోకి ఓజి మూవీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలీజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.

## 20నుంచి ఓటిటిలోకి మళయాల మిరాజ్




మలయాళ సినిమా ఇండస్ట్రీలో థ్రిల్లర్ జానర్‌కు పెట్టింది పేరు జీతు జోసెఫ్. 'దృశ్యం' సిరీస్‌తో పాన్ ఇండియా లెవెల్‌లో గుర్తింపు సాధించిన ఈ దర్శకుడు ప్రస్తుతం 'దృశ్యం 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. అయితే అతని దర్శకత్వంలో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మిరాజ్'. ఆసిఫ్ అలీ, అపర్ణ బాలమురళి లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీని లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో ఈ చిత్రం అక్టోబర్ 20 నుంచి మలయాళంతో పాటు తమిళం, కన్నడ, హిందీ, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభిరామి (అపర్ణ బాలమురళి) తన ప్రేమికుడు కిరణ్ (హకీమ్ షాజహాన్)ను పెళ్లి చేసుకోవాలని ప్లాన్ చేస్తుంది. అయితే అభిరామికి పోలీస్ స్టేషన్ నుంచి కబురు రాగా.. సడన్‌గా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అభిరామికి కిరణ్ రైలు ప్రమాదంలో మరణించాడనే షాకింగ్ న్యూస్ వస్తుంది. ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. ఓ పోలీస్ ఆఫీసర్ (సంపత్ రాజ్), రౌడీ (శరవణన్), ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ (ఆసిఫ్ అలీ) వంటి వ్యక్తులు అభిరామిని ఓ మిస్టీరియస్ హార్డ్ డిస్క్ గురించి ప్రశ్నల వర్షం కురిపిస్తారు. అయితే ఆ హార్డ్ డిస్క్‌లో ఏముంది? కిరణ్ మరణం వెనుక రహస్యం ఏమిటి? అభిరామి ఈ డేంజర్ నుంచి ఎస్కేప్ అవుతుందా? అనేది ఈ సినిమా ఇతివృత్తం.

## ఎంఎస్ ధోని సంప్రదాయాన్ని గిల్ బ్రేక్ చేశాడా?

భారత క్రికెట్ జట్టు వెస్టిండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌ను గెలిచి అద్భుత ప్రదర్శన చేసింది, అయితే ఈ విజయంతో పాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ధోనీ సంప్రదాయాన్ని బ్రేక్ చేయడం కూడా చర్చనీయాం శమైంది. భారత మాజీ కెప్టెన్ ధోనీ ఒక సంప్రదాయాన్ని ప్రారంభిం చాడు, అదేమిటంటే, టీమ్ ఇండియా సిరీస్‌ను గెలిచినప్పుడల్లా, ట్రోఫీని జట్టులోని కొత్త ఆటగాడికి అందజేస్తారు. దీని ఉద్దేశ్యం ఏమిటంటే జట్టులో ఐక్యతను పెంపొందించడం, కొత్త ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం. వెస్టిండీస్‌పై 2-0తో సిరీస్‌ను గెలిచిన తర్వాత,టీమ్ ఇండియా విజయోత్సవ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీడియోలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్వై స్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా నుంచి ట్రోఫీని తీసుకుని, దానిని వైస్ కెప్టెన్ రవీంద్ర జడేజాకు అందజేసినట్లు కనిపించింది. ఇది చూసిన అభిమానులు ఆశ్చర్యపోయారు, ఎందుకంటే ధోనీ కాలం నుంచి వస్తున్నట్లుగానే ఈ ట్రోఫీని కొత్త ఆటగాడికి అందజేస్తారని అందరూ భావించారు. సోషల్ మీడియాలో అభిమానులు గిల్ ధోనీ సంప్రదాయాన్ని ముగించాడా, ఇది జట్టు సంస్కృతేనా అని ప్రశ్నలు లేవనెత్తారు.

# రెండో టెస్టులో భారత్ ఘన విజయం..



### 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ పై విక్టరీ

### గిల్ కెప్టెన్సీలో 2-0తో తొలి సిరీస్ సొంతం

శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా తొలి టెస్ట్ సిరీస్ నెగ్గింది. ఢిల్లీలో వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన తర్వాత, పర్యాటక జట్టు విండీస్‌ను ఫాలో-ఆన్ ఆడించింది. తొలి టెస్టులో ఎదురైన సీన్ దాదాపు రిపీట్ అయింది. అయితే, వెస్టిండీస్ బ్యాటర్లు రెండో ఇన్నింగ్స్ లో తమ పోరాటాన్ని చూపారు. ఈసారి చాలా ధైర్యంగా, నిలకడగా భారత బౌలర్లను ఎదుర్కొన్న తీరు అమోఘం. అయితే భారత్ ఛేదించడానికి 121 పరుగుల సాధారణ లక్ష్యాన్ని ఇచ్చింది విండీస్ జట్టు. 4వ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ ఒక వికెట్ నష్టపోయి 63 పరుగులు చేసింది. ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలినా, భారత్ సునాయాసంగా విజయం సాధించింది.కేఎల్ రాహుల్ ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. కీలక సమయాల్లో నిలకడగా బ్యాటింగ్ చేశాడు. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ (100 పరుగులు) సాధించాడు. ఇప్పుడు రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ నిర్దేశించిన స్కోర్‌ను ఛేజింగ్ చేసే క్రమంలో హాఫ్ సెంచరీ చేశాడు. 58 పరుగులతో మ్యాచ్ ముగించాడు. నిన్న మరో ఓపెనర్ యశస్వి జైస్వాల్ త్వరగా అవుట్ అయిన తర్వాత పరిస్థితులను చక్కదిద్దాడు. తాజా ఇన్నింగ్స్ తో టెస్ట్ ఫార్మాట్‌లో రాహుల్ ఖాతాలో 20 అర్ధ సెంచరీలు, 11 సెంచరీలు ఉన్నాయి. సాయి సుదర్శన్ 76 బంతుల్లో 39 పరుగులు చేసి ఔటయ్యాడు. రెండో టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లోనూ 87 పరుగులతో రాణించాడు. ఫీల్డింగ్ లోనూ మెరిశాడు. మొదటి టెస్ట్‌లో 50 పరుగులు, ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 129 పరుగులు చేసిన శుభ్‌మన్ గిల్ 4వ స్థానంలో బ్యాటింగ్‌కు దిగి కేవలం 13 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్ విజయానికి కావాల్సిన పరుగులు చేశారు.విండీస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో టీమిండియా ఎపెనర్ యశస్వి జైస్వాల్ 219 పరుగులతో సిరీస్‌ను టాప్ స్కోరర్‌గా ముగించాడు. రెండో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను చేసిన 175 పరుగులు సిరీస్ లో అత్యుత్తమ స్కోరు. జైస్వాల్ తర్వాత కేఎల్ రాహుల్ (196 పరుగులు), శుభ్‌మన్ గిల్ (192) ఉన్నారు. వికెట్లలోనూ భారత బౌలర్లు ఆధిపత్యం చెలాయించారు. లెఫ్టార్మ్ స్పిన్నర్, చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ 12 వికెట్లతో అగ్ర స్థానంలో నిలవగా, ఆ తర్వాత స్థానాల్లో ఉన్న మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా వరుసగా 10, 8 వికెట్లు తీశారు.

భారత్ తొలి ఇన్నింగ్స్ 518/5 వద్ద డిక్లేర్
జైస్వాల్ (175), శుభ్‌మన్ గిల్ (129 నాటౌట్), ధ్రువ్ జురెల్ (44), నితీశ్ రెడ్డి (43) రాణించారు.
కుల్‌దీప్ యాదవ్ (5/82), జడేజా (3/46)
భారత్ రెండో ఇన్నింగ్స్ 124/3

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ : 248 ఆలౌట్
రెండో ఇన్నింగ్స్: 390 ఆలౌట్
కాంప్‌బెల్ (115), షై హోప్ (103), జస్టి

# విండీస్‌తో రెండో టెస్టులో సిరాజ్ అరుదైన ఫీట్



హైదరాబాదీ ఏస్ పేసర్ మహ్మద్ సిరాజ్ టెస్టుల్లో అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. సోమవారం నాలుగో రోజు వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ వికెట్ ను తీసిన అనంతరం ఈ ఏడాది లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఓవరాల్ గా ఈ ఏడాది 8 మ్యాచ్ లు ఆడిన సిరాజ్.. 1575 బంతులు వేశాడు. రఫ్ గా చెప్పాలంటే 262.3 ఓవర్లను నిలకడగా బౌలింగ్ చేశాడు. మొత్తంమీద 37 వికెట్లను తీశాడు. అతని సగటు 26.91 కావడం విశేషం. ఓవరాల్ గా తను ఈ ఏడాది టెస్టుల్లో 39 మెయిడిన్లు వేశాడు. అలాగే 996 పరుగులను సమర్పించుకున్నాడు. తన అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన 6-70 కావడం విశేషం. ఇక 42.56 స్ట్రైక్ రేట్ తో 3.79 ఎకానమీ రేటుతో తను బౌలింగ్ చేశాడు. ఓవరాల్ గా తన ఖాతాలో రెండు నాలుగు వికెట్ల ప్రదర్శన, రెండు ఐదు వికెట్ల ప్రదర్శన ఉన్నాయి. వెస్టిండీస్ తో రెండో టెస్టు కుముందు 36 వికెట్లతో జింబాబ్వే పేసర్ బ్లెస్సింగ్ ముజరబానీ నెంబర్ వన్ స్థానంలో ఉన్నాడు. తను ఈ ఏడాది 9 మ్యాచ్ లు ఆడి, 276.4 ఓవర్లు వేశాడు. సగటు 28.63 కాగా, 47 మెయిడిన్లను వేశాడు. ఇక వెస్టిండీస్ తో జరుగుతున్న రెండో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. ఫాలో ఆన్ ఆడుతూ రెండో ఇన్నింగ్స్ ను కొనసాగించిన వెస్టిండీస్ సోమవారం నాలుగో రోజు 118.5 ఓవర్లలో 390 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్ ముందు 121 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. ఇక ఈ మ్యాచ్ లో నాలుగో రోజు బ్యాటింగ్ చేసి, ఓపెనర్ జాన్ క్యాంబెల్ (199 బంతుల్లో 115, 12 ఫోర్లు, 3 సిక్సర్లు), షాయ్ హోప్ (214 బంతుల్లో 103, 12 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీలతో సత్తా చాటారు. మూడో వికెట్ కు వీరిద్దరూ కలిసి 177 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో టీమిండియా ముందు 100ం రన్స్ టార్గెట్ ఉంచగలిగింది. బౌలర్లలో కుల్దీప్ యాదవ్, జస్ ప్రీత్ బుమ్రాకు మూడేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భారత్.. ఆటముగిసేసరికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో యశస్వి జైస్వాల్ (8) త్వరగా ఔటవగా, మరో ఓపెనర్ కేఎల్ రాహుల్ (25 బ్యాటింగ్), వన్ డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (30 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఇంకా విజయానికి భారత్ కు 58 పరుగులు కావాలి. తొలి టెస్టును ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన భారత్.. రెండు టెస్టుల సిరీస్ లో 1-0తో ఆధిక్యంలో ఉంది. మ్యాచ్ కు మంగళవారం ఆఖరిరోజు. దాదాపు లంచ్ విరామం లోపలే ఈ మ్యాచ్ ఫలితం తేలే అవకాశం ఉంది. ఇక తొలి ఇన్నింగ్స్ ను భారత్ 5 వికెట్లకు 518 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. జైస్వాల్ (175) టాప్ స్కోరర్ గా నిలిచాడు. మరోవైపు తమ తొలి ఇన్నింగ్స్ లో విండీస్ 248 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో 270 పరుగుల లీడ్ ఇండియాకు దక్కింది.

# యశస్వి ఓపెనింగ్ చేస్తే రోహిత్‌ను మర్చిపోతారు

**మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా సంచలన వ్యాఖ్యలు**

టీమ్?ఇండియాలో ఇప్పుడు యువ శక్తి మొదలైనట్లు కనిపిస్తోంది. లెజెండరీ ఆటగాళ్ల స్థానాలను భర్తీ చేసేందుకు యంగ్ ప్లేయర్స్ మధ్య తీవ్రమైన పోటీ నడుస్తోంది. ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో యంగ్ లెఫ్ట్ హ్యాండర్ అదరగొట్టే ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకుని, రోహిత్ శర్మకు అసలైన వారసుడు అతడేనని అందరితోనూ అనిపించుకున్నాడు. కానీ, సెలెక్టర్లు మాత్రం అతడికి ఇంకా సమయం పడుతుందని పక్కనపెట్టారు. సరిగ్గా ఇదే టైమ్?లో టీమ్?ఇండియా మాజీ క్రికెటర్ ఒకరు సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చి, అసలు సిసలైన వారసుడు అతడు కాదు, మరొకడు ఉన్నాడని చెప్పి పెద్ద ట్విస్ట్ ఇచ్చాడు. ఇటీవల ముగిసిన ఆసియా కప్‌లో తన ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టిన యంగ్ ప్లేయర్ అభిషేక్ శర్మ, రోహిత్ శర్మ స్థానానికి సరైనోడని చాలా మంది భావించారు. ఆస్ట్రేలియా 'ఏ'తో జరిగిన సిరీస్‌కు కూడా అతడిని వెంటనే ఎంపిక చేయడంతో, ఆస్ట్రేలియాతో జరగనున్న మెయిన్ సిరీస్‌లో కూడా చోటు ఖాయమని ఊహాగానాలు మొదలయ్యాయి.2027 వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో ఉంచుకుని, బీసీసీఐ రోహిత్ స్థానంలో అభిషేక్‌ను సిద్ధం చేస్తోందని అందరూ అనుకున్నారు. కానీ, సెలెక్టర్లు మాత్రం అతన్ని ఇంకా వెయిటింగ్ లిస్ట్‌లోనే ఉంచి అందరికీ షాక్ ఇచ్చారు. అభిషేక్ తన అవకాశం కోసం మరికొంత కాలం వేచి చూడక తప్పదని స్పష్టం చేశారు. అభిషేక్ శర్మ గురించి చర్చ జరుగుతున్న సమయంలో టీమ్?ఇండియాలో మాజీ ఓపెనర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా ఒక కొత్త వాదనను తెరపైకి తెచ్చాడు. వన్డేల్లో రోహిత్ శర్మ తర్వాత ఓపెనింగ్ స్లాట్‌కు అభిషేక్ శర్మ కంటే ముందు యశస్వి జైస్వాల్ రేసులో ఉన్నాడని స్పష్టం చేశాడు. ఇప్పటికే టెస్ట్ క్రికెట్‌లో ఓపెనర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న యశస్వి, త్వరలోనే అన్ని ఫార్మాట్లలో రెగ్యులర్ ప్లేయర్ అవుతాడని జోస్యం చెప్పాడు. "అభిషేక్ శర్మ గురించి చాలా చర్చ జరుగుతోంది, కానీ నా అభిప్రాయం ప్రకారం యశస్వికే మొదట అవకాశం ఇవ్వాలి. అతడిని ఎక్కువ కాలం పక్కన పెట్టలేరు" అని ఆకాశ్ చోప్రా గట్టిగా చెప్పాడు.ఆకాశ్ చోప్రా అంతటితో ఆగకుండా, ఒక సంచలన కామెంట్ చేశాడు. ఒకవేళ శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ కలిసి వన్డేల్లో ఓపెనింగ్ చేయడం మొదలుపెడితే, వాళ్లిద్దరి దూకుడు ముందు ప్రేక్షకులు రోహిత్ శర్మను కూడా మిస్ అవ్వకపోవచ్చని అన్నాడు. "గిల్ ఇప్పటికే కెప్టెన్సీ బాధ్యతలతో ముందుకు వెళ్తున్నాడు. అతడితో పాటు యశస్వి ఓపెనింగ్ చేస్తే, ఆ కాంబినేషన్ చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. అప్పుడు బహుశా రోహిత్ లేని లోటు కూడా ఎవరికీ తెలియకపోవచ్చు" అని చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో విశ్లేషించాడు. ఇది రోహిత్ ఫ్యాన్స్‌కు అంతగా నచ్చకపోయినా, టీమ్?ఇండియాలో ఫ్యూచర్ ప్లాన్స్‌కు అద్దం పడుతోంది.ఆకాశ్ చోప్రా కేవలం వన్డేల గురించే కాదు, టీ20 ఫార్మాట్ గురించి కూడా తన అంచనాలను పంచుకున్నాడు. 2026 టీ20 వరల్డ్ కప్ తర్వాత, టీమ్?ఇండియాలో టీ20 ఓపెనింగ్ స్లాట్‌లో పెద్ద మార్పులు జరగవచ్చని అన్నాడు. అప్పటికి, యశస్వి జైస్వాల్, అభిషేక్ శర్మ ఇద్దరూ ఓపెనర్లుగా మారే అవకాశం ఉందని, అప్పుడు శుభ్‌మన్ గిల్‌ను నంబర్ 3 స్థానంలో ఆడించవచ్చని అభిప్రాయపడ్డాడు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609